వర్తించే ఫీజు మరియు చార్జీలు:

సంబంధిత హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఫోరెక్స్‌ప్లస్ కార్డులపై వర్తించే ఫీజు మరియు చార్జీలకు దయచేసి ఈ క్రింది పట్టిక చదవండి:

క్ర. సం ఖ్య	ఫీజు మరియు చార్జీల విశదీకరణ	మల్టీకరెన్సీ ఫోరెక్స్‌ప్లస్ కార్డు	రేగాలియా ఫోరెక్స్‌ప్లస్ కార్డు	ఐఎస్ఐసి స్టూడెంట్ మల్టీకరెన్సీ ఫోరెక్స్‌ప్లస్ కార్డు	హజ్ ఉమ్రా ఫోరెక్స్‌ప్లస్ కార్డు
1	**జారీ ఫీజు***	Rs. 500	Rs. 1000	Rs. 500	Rs. 200
2	**రీలోడ్ ఫీజు***	Rs. 75	Rs. 75	Rs. 75	Rs. 75
3	**ఎటిఎం ఉపసంహరణ ఫీజు***	యుఎస్‌డి 2 లేదా తత్సమానం ఇక్కడ క్లిక్ చేయండి	యుఎస్‌డి 4 లేదా తత్సమానం ఇక్కడ క్లిక్ చేయండి	యుఎస్‌డి 2 లేదా తత్సమానం ఇక్కడ క్లిక్ చేయండి	ఎస్ఎఆర్ 7.50 ఇక్కడ క్లిక్ చేయండి
4	**బ్యాలెన్స్ విచారణ ఫీజు***	యుఎస్‌డి 0.5 లేదా తత్సమానం ఇక్కడ క్లిక్ చేయండి	యుఎస్‌డి 0.5 లేదా తత్సమానం ఇక్కడ క్లిక్ చేయండి	యుఎస్‌డి 0.5 లేదా తత్సమానం ఇక్కడ క్లిక్ చేయండి	ఎస్ఎఆర్ 2.00 ఇక్కడ క్లిక్ చేయండి
5	**క్రాస్ కరెన్సీ మార్క్అప్ చార్జీలు****	2%	0%	2%	3%
6	**బ్యాక్-అప్ కార్డు చార్జీలు**	Rs. 100*	Rs. 100*	సర్వీసు లభించడం లేదు	సర్వీసు లభించడం లేదు
7	**కార్డు రీప్లేస్‌మెంట్ చార్జీలు**	Rs. 100*	Rs. 100*	సర్వీసు లభించడం లేదు	సర్వీసు లభించడం లేదు

* వర్తించినట్లుగా జిఎస్‌టి

** ఎటిఎం ఎక్వయిరింగ్ బ్యాంక్ కనుక తక్కువ పరిమితిని సెట్ చేస్తే విత్‌డ్రాయల్ పరిమితి మారిపోవచ్చు.

***క్రాస్ కరెన్సీ మార్క్అప్ చార్జీ*

- *ఫోరెక్స్‌ప్లస్ కార్డుపై లభించే కరెన్సీ కంటే లావాదేవీ కరెన్సీ భిన్నంగా ఉన్న లావాదేవీలకు, వర్తించినట్లుగా ఇలాంటి లావాదేవీలపై బ్యాంక్ క్రాస్ కరెన్సీ మార్క్అప్‌ని చార్జ్ చేస్తుంది.*
- *ఉపయోగించే ఎక్స్‌చేంజ్ రేటు, లావాదేవీ/మర్చంట్ సెటిల్‌మెంట్ సమయంలో అమలులో ఉన్న వీసా/మాస్టర్‌కార్డు హోల్‌సేల్ ఎక్స్‌చేంజ్ రేటు ప్రకారం ఉంటుంది.*
- *ఫోరెక్స్‌ప్లస్ కార్డుపై లభించే కరెన్సీల లోపల వాలెట్ నుంచి వాలెట్‌కి ఉండే క్రాస్ కరెన్సీ లావాదేవీలకు, వర్తించినట్లుగా క్రాస్ కరెన్సీ మార్క్ అప్‌ని కస్టమర్‌కి విధించడం జరుగుతుంది.*

అమలులో ఉన్న రేటు ప్రకారం కరెన్సీ కన్వర్షన్ మరియు ఇతర ఫీజుపై జిఎస్‌టి వర్తింపజేయబడుతుంది.
కరెన్సీ మార్పిడిపై వర్తించే జిఎస్‌టి, టిసిఎస్ మరియు ఇతర పన్నులు అభ్యర్థన తేదీ నుంచి మరుసటి పని దినం నాడు మీ అకౌంట్ నుంచి డెబిట్ చేయబడతాయి.

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఫోరెక్స్‌ప్లస్ కార్డుపై పరిమితులు:

ఎటిఎం నగదు ఉపసంహరణకు రోజువారీ పరిమితి	యుఎస్‌డి 5,000* వరకు లేదా ఏదైనా ఇతర కరెన్సీలో తత్సమానం.
ఆన్‌లైన్ చానల్స్ ద్వారా రోజువారీ రీలోడ్ పరిమితి	గరిష్టంగా యుఎస్‌డి 5,000 లేదా ఏదైనా ఇతర కరెన్సీలో తత్సమానం.
ఆన్‌లైన్ చానల్స్ ద్వారా వార్షిక రీలోడ్ పరిమితి	గరిష్టంగా యుఎస్‌డి 25,000 లేదా ఏదైనా ఇతర కరెన్సీలో తత్సమానం.
**లిబరలైజ్‌డ్ రెమిటన్స్ స్కీమ్ ప్రకారం వార్షిక మొత్తం లోడ్ మరియు రీలోడ్ పరిమితి ** **	ఆర్థిక సంవత్సరంలో గరిష్టంగా యుఎస్‌డి $250,000 లేదా ఏదైనా ఇతర కరెన్సీలో తత్సమానం.

* నగదు విత్‌డ్రా చేసిన చోట ఎటిఎం బ్యాంకు సెట్ చేసిన పరిమితి తక్కువగా ఉంటే విత్‌డ్రాయల్ పరిమితి మారిపోవచ్చు.

*** లిబరలైజ్‌డ్ రెమిటన్స్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) అనేది మైనర్లతో సహా, రెసిడెంట్ వ్యక్తులందరూ (ఫెమా 1999 క్రింద నిర్వచించినట్లుగా) ఏదైనా అనుమతించదగిన కరెంట్ లేదా క్యాపిటల్ అకౌంట్ లావాదేవీకి లేదా రెండిటి సమ్మేళనానికి ఆర్థిక సంవత్సరంలో (ఏప్రిల్-మార్చి) యుఎస్‌డి 250,000 వరకు స్వేచ్ఛగా రెమిట్ చేసుకునేందుకు అనుమతించబడే సదుపాయం.*

కార్డుపై లోడ్/రీలోడ్ చేయగల ఫోరెక్స్ యొక్క గరిష్ట విలువ ఆర్‌బిఐ ప్రచురించిన లిబరలైజ్‌డ్ రెమిటన్స్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) క్రింద తెలియజేసిన పరిమితులకు అనుగుణంగా ఉంటుంది.

ఈ క్రింది పరిస్థితుల్లో మీ అభ్యర్థన తిరస్కరించబడుతుంది మరియు ఫండ్స్ మీ అకౌంట్‌కి రివర్స్ చేయబడతాయి:
- మీరు పెట్టుకున్న విదేశీ కరెన్సీ సొమ్ము అభ్యర్థన ఎల్ఆర్ఎస్ మార్గదర్శకాలకు అనుగుణంగా లేదనిమరియు/లేదా ఎల్ఆర్ఎస్ పరిమితి ఉపయోగించుకోవడం నిర్ణయించిన పరిమితిని మించిపోయిందని గమనిస్తే.

- మీ ప్రయాణం ఉద్దేశం ఫోరెక్స్‌ప్లస్ కార్డు జారీచేయబడిన ఉద్దేశానికి సరిపోలకపోతే.

కరెన్సీ మార్పిడిపై వస్తు సేవల పన్ను:

కరెన్సీ మార్పిడిపై వస్తు సేవల పన్ను హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఫోరెక్స్‌ప్లస్ కార్డుపై చేసిన అన్ని లోడ్, రీలోడ్ మరియు రిఫండ్ లావాదేవీలపై వర్తిస్తుంది.

ఫోరెక్స్ కరెన్సీ కొనడం మరియు అమ్మడం	**కరెన్సీ మార్పిడిపై వస్తు సేవల పన్ను**
రూ. 1 లక్ష వరకు	స్థూల విలువలో 0.18% లేదా రూ. 45 (ఏది ఎక్కువైతే అది)
> రూ 1 లక్ష- రూ. 10 లక్షలు	రూ. 180 + రూ. 1 లక్షను మించిన మొత్తంపై 0.09%
> రూ. 10 లక్షలు	రూ. 990 + రూ. 10 లక్షలను మించిన మొత్తంపై 0.018%

మూలం వద్ద పన్ను వసూలు (టిసిఎస్)

ఫైనాన్స్ చట్టం, 2020 అక్టోబరు 1, 2020 నుంచి అమలులోకి తెచ్చిన, లిబరలైజ్‌డ్ రెమిటన్స్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) క్రింద విదేశీ మారకద్రవ్యం లావాదేవీలపై కొత్త ఆదాయపు పన్ను నిబంధనలను ప్రవేశపెట్టింది.

కార్డుహోల్డర్ చెల్లించవలసిన మొత్తాన్ని డెబిట్ చేయడం ద్వారా లేదా టిసిఎస్‌కి లోబడి ఉండే రెమిటన్స్ కోసం కార్డుహోల్డర్ నుంచి డబ్బు అందిన సమయంలో, ఏది ముందయితే అది, కార్డుహోల్డర్ నుంచి అందిన లేదా రెమిట్ చేసిన సొమ్ముపై బ్యాంక్ టిసిఎస్ వసూలు చేస్తుంది. 1 అక్టోబరు 2023 నుంచి అమలులోకి వచ్చిన లిబరలైజ్డ్ రెమిటన్స్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) క్రింద రెసిడెంట్ వ్యక్తులు చేసిన రెమిటెన్స్‌లు/ఫోరెక్స్ ట్రావెల్స్‌పై సవివరించిన టిసిఎస్ రేట్లు (ఫైనాన్స్ చట్టం, 2023 ప్రకారం) ఈ క్రింది విధంగా ఉన్నాయి.

క్ర. సంఖ్య	విదేశీ రెమిటన్స్ రకం	కొత్త టిసిఎస్ రేటు (1 అక్టోబరు 2023 నుంచి అమలులోకి వచ్చింది)
1	చదువు నిమిత్తం, రెమిట్ చేస్తున్న సొమ్ము కనుక ఏదైనా నిర్దిష్ట సంస్థ నుంచి పొందిన లోన్ నుంచి అయితే	థ్రెషోల్డ్ పరిమితి- 7 లక్షల వరకు- లేదు సొమ్ముపై 0.5% లేదా ఆర్థిక సంవత్సరంలో రూ. 7 లక్షలకు మించిన అగ్రిగేట్ సొమ్ము
2	విద్య ఉద్దేశం కోసం, పైన ఇవ్వబడిన (1) కాకుండా ఇతరవి (లేదా) వైద్య చికిత్స ఉద్దేశం కోసం	థ్రెషోల్డ్ పరిమితి- 7 లక్షల వరకు- లేదు సొమ్ముపై 5% లేదా ఆర్థిక సంవత్సరంలో రూ. 7 లక్షలకు మించిన అగ్రిగేట్ సొమ్ము
3	ఎల్ఆర్ఎస్ క్రింద ఏదైనా ఇతర ఉద్దేశం కోసం.	థ్రెషోల్డ్ పరిమితి- 7 లక్షల వరకు- లేదు సొమ్ముపై 20% లేదా ఆర్థిక సంవత్సరంలో రూ. 7 లక్షలకు మించిన అగ్రిగేట్ సొమ్ము
4	విదేశీ టూర్ ప్యాకేజ్‌లు	ఆర్థిక సంవత్సరంలో రూ. 7 లక్షల* వరకు 5%, సొమ్ములో 20% లేదా రూ. 7 లక్షలపై* అగ్రిగేట్ సొమ్ము
5	"నిర్దిష్ట వ్యక్తి" కేటగిరి/నాన్-పాన్ కేస్/ఆపరేట్ చేయని పాన్ కేసు క్రిందకు వస్తున్న రెసిడెంట్ వ్యక్తులు.	మామూలు రేటు టిసిఎస్‌కి రెట్టింపు లేదా 5%, ఏది ఎక్కువైతే. అయితే, టిసిఎస్ రేటు 20%కి మించదు.

గమనిక:

1. పాయింట్ నం. (1), (2) మరియు (3)లో పేర్కొన్న విధంగా ఎల్ఆర్ఎస్‌కి ప్రతి ఆ.సం.కి రూ. 7 లక్షల థ్రెషోల్డ్ పరిమితి అనేది ఉద్దేశంతో నిమిత్తం లేకుండా, చెల్లింపు పద్ధతులన్నిటి ద్వారా, ఎల్ఆర్ఎస్ చెల్లింపుల కేటగిరిలన్నిటిపై సమ్మిళిత పరిమితి.

2. పాయింట్ నం. (1), (2) మరియు (3)లో పేర్కొన్న విధంగా థ్రెషోల్డ్ పరిమితులు అనేవి అధీకృత డీలర్లందరిలో (ఎడిలు) ఎల్ఆర్ఎస్ క్రింద వినియోగించుకున్న రెమిటన్స్‌లు/ఫోరెక్స్ డ్రాయల్స్.

3. రెసిడెంట్ ఇండివిడ్యువల్ కస్టమర్ చేసుకున్న విమాన ప్రయాణ టిక్కెట్ బుకింగ్ లేదా హోటల్ బుకింగ్ దిశగా అధీకృత డీలర్‌గా బ్యాంక్ ప్రాసెస్ చేసిన ఎల్ఆర్ఎస్ రెమిటన్స్ పైన పట్టికలో పాయింట్ నం. (3)లో పేర్కొన్న విధంగా ఇవ్వబడిన రేటు ప్రకారం టిసిఎస్‌కి లోబడి ఉంటుంది.

4. (*) విదేశీ టూర్ ప్రోగ్రామ్ ప్యాకేజి కొనుగోలుకు ప్రతి ఆర్థిక సంవత్సరానికి రూ. 7 లక్షలకు థ్రెషోల్డ్ పరిమితి పాయింట్ నం. (1)లో పేర్కొన్న థ్రెషోల్డ్ పరిమితికి స్వతంత్రంగా ఉంటుంది.

నిర్దిష్ట వ్యక్తి నిర్వచనం:

‘‘నిర్దిష్ట వ్యక్తి” అంటే ఈ క్రింది ఉభయ షరతులను సంతృప్తిపరిచిన వ్యక్తి అని అర్థం.

1. పన్ను డిడక్ట్/వసూలు చేయవలసిన ఆర్థిక సంవత్సరానికి ముందు పూర్వ సంవత్సరానికి సంబంధమున్న ఎసెస్‌మెంట్ సంవత్సరానికి ఆదాయం రిటర్న్‌ని అతను/ఆమె సమర్పించాలి. లెక్కించవలసిన పూర్వ సంవత్సరం సెక్షన్ 139లోని ఉప-సెక్షన్ (1) క్రింద రిటర్న్ దాఖలు తేదీ గడువు ముగిసినది అయివుండాలి.
2. పూర్వ సంవత్సరంలో మూలం వద్ద డిడక్ట్ చేసిన మొత్తం పన్ను మరియు మూలం వద్ద వసూలు చేసిన పన్ను యాభై వేల రూపాయలు లేదా అంతకంటే ఎక్కువ.

ఆర్‌బిఐకి ఎల్‌ఆర్‌ఎస్‌ని రిపోర్టు చేసేందుకు మరియు సెంట్రల్ బోర్డు ఆఫ్ డైరెక్ట్ ట్యాక్స్‌కి టిసిఎస్ రిపోర్టు చేసేందుకు ఫోరెక్స్‌ప్లస్ కార్డుహోల్డర్ యొక్క పాన్ నంబరు పరిగణించబడుతుందని దయచేసి గమనించండి.

ముఖ్య గమనిక:

ఫోరెక్స్‌ప్లస్ కార్డు డెలివరీ	మీరు చేసిన అభ్యర్థన ఆధారంగా ఫోరెక్స్‌ప్లస్ కార్డు జారీచేయబడుతుంది. మేము విదేశీ లొకేషన్‌లకు మరియు డెలివర్ చేయడానికి మాకు లాజిస్టిక్ సదుపాయం లేని లొకేషన్‌లలో ఫోరెక్స్‌ప్లస్ కార్డును డెలివర్/కొరియర్ చేయము. ఇలాంటి పరిస్థితుల్లో, అభ్యర్థన ప్రాసెస్ చేయబడదు, మరియు ఫండ్స్ మీ అకౌంట్‌కి తిరిగి రివర్స్ చేయబడవు.
అర్హత	పన్నెండు (12) సంవత్సరాల వయస్సు దాటిన రెసిడెంట్ వ్యక్తులకు* ఫోరెక్స్‌ప్లస్ కార్డు జారీచేయవచ్చు. ఒకవేళ రెమిటర్ కనుక మైనర్ అయితే, ఫారం ఎ2పై మైనర్ యొక్క సహజ గార్డియన్ తప్పకుండా కౌంటర్‌సైన్ చేయాలి.
ఇప్పుడున్న కార్డు	ఒకవేళ మీకు ఇప్పటికే ఫోరెక్స్‌ప్లస్ కార్డు ఉంటే, అంతకుముందు జారీచేసిన కార్డు మూసివేయబడుతుంది, మరియు బ్యాలెన్స్‌సొమ్ము కొత్త అభ్యర్థన మేరకు జారీచేసిన కొత్త ఫోరెక్స్‌ప్లస్ కార్డుకు బదిలీ చేయబడుతుంది. జారీచేసిన కొత్త ఫోరెక్స్‌ప్లస్ కార్డు యొక్క ఇప్పుడున్న కార్డు కరెన్సీ వాలెట్‌లో కరెన్సీ లభించకపోతే, క్రాస్ కరెన్సీ మారకపు రేటు, కరెన్సీ మార్పిడి పన్ను మరియు జిఎస్‌టిలు కొత్త ఫోరెక్స్‌ప్లస్ కార్డుకు బదిలీ చేయబడిన కరెన్సీ బ్యాలెన్స్ బదిలీపై వర్తిస్తాయి. అమలులో ఉన్న ఎక్స్‌చేంజ్ రేటు మరియు వర్తించే చార్జీల ప్రకారం ఇది లెక్కకట్టబడుతుంది.

ఎలర్ట్‌లు	ఫోరెక్స్‌ప్లస్ కార్డుకు సంబంధించిన అన్ని సూచనలను మరియు ఎలర్ట్‌లను బ్యాంక్ ఆమోదయోగ్యమైన కమ్యూనికేషన్ పద్ధతి ప్రకారం దరఖాస్తు ఫారంలో బ్యాంకుకు ఇచ్చిన లేదా నా అభ్యర్థన ప్రకారం అప్‌డేట్ చేసిన రిజిస్టర్డు మొబైల్ నంబరు, ఈ-మెయిల్ ఐడి మరియు చిరునామాకు పంపడానికి నేను అంగీకరిస్తున్నాను. కొరియర్/మెసెంజర్/మెయిల్/ఎస్ఎంఎస్ ద్వారా లేదా తన విచక్షణ మేరకు ఏదైనా ఇతర పద్ధతి ద్వారా నాకు కమ్యూనికేషన్‌లు/లేఖలు తదితర వాటిని బ్యాంకు పంపడానికి నేను అంగీకరిస్తున్నాను మరియు వీటిల్లో జరిగే ఏదైనా జాప్యానికి బ్యాంకు బాధ్యత వహించదు.
కరెన్సీ వాలెట్స్‌లో ఫండ్స్‌ని ఉపయోగించుకునేందుకు మేధస్సు	ఒకవేళ ఎంచుకున్న కరెన్సీలో ఫండ్స్ కొరత ఉంటే, లావాదేవీని ప్రాసెస్ చేసేందుకు ఏదైనా ఇతర కరెన్సీ వాలెట్‌లో ఫండ్స్ లభ్యతను సిస్టమ్ చెక్ చేస్తుంది. లావాదేవీని ప్రాసెస్ చేసేందుకు కరెన్సీలు వేటిల్లోనూ తగినంత బ్యాలెన్స్ లేకపోతే, కరెన్సీలు అన్నిటిలో ఉమ్మడిగా తగినన్ని ఫండ్స్ లభించినప్పటికీ లావాదేవీ నిరాకరించబడుతుంది.
ఫోరెక్స్‌ప్లస్ కార్డు లోడింగ్/రీలోడింగ్	ఫండింగ్ అకౌంట్ హోల్డర్ యొక్క పేరు ఫోరెక్స్‌ప్లస్ కార్డు తరఖాస్తుదారుని యొక్క పేరుతో సరిపోలిందని దరఖాస్తుదారు తప్పకుండా నిర్ధారించుకోవాలి. పేరాగ్రాఫ్ 36 ప్రకారం, పేర్లలో ఏదైనా తేడా ఉంటే లోడ్/రీలోడ్ అభ్యర్థన తిరస్కరించబడుతుంది, మరియు ఫండ్స్ కార్డుదారుని యొక్క అకౌంట్‌కి రెండు (2) పని దినాల లోపు తిరిగి రివర్స్ చేయబడతాయి.

** విదేశీ మారకద్రవ్యం నిర్వహణ చట్టం, 1999 లోని సెక్షన్ 2 (5) "భారతదేశంలో నివసిస్తున్న వ్యక్తిని" నిర్వచిస్తోంది. "భారతదేశంలో నివసిస్తున్న వ్యక్తి" అంటే అర్థం ఏమిటో ఈ సెక్షన్ తెలియజేస్తోంది.*

(i) పూర్వ ఆర్థిక సంవత్సరం కోర్సులో ఒక వంద ఎనభై రెండు రోజులకు మించి భారతదేశంలో నివసిస్తున్న వ్యక్తి, కానీ ఈ క్రింది వాళ్ళు ఉండరు-

(A) భారతదేశం బయటకువెళ్ళిన లేదా భారతదేశం బయట ఉన్న వ్యక్తి, ఏదో ఒకటి-

(a) భారతదేశం బయట ఉపాధి పొందేందుకు, లేదా

(b) భారతదేశం బయట వ్యాపారం చేసేందుకు లేదా భారతదేశం బయట వెకేషన్ కోసం, లేదా

(c) ఏదైనా ఇతర ఉద్దేశం కోసం, ఇలాంటి పరిస్థితుల్లో అనిశ్చిత కాలం పాటు భారతదేశం బయట ఉండాలనే ఉద్దేశాన్ని సూచించిన ఇలాంటి పరిస్థితుల్లో;

(B) భారతదేశంలో ఉండటానికి వచ్చిన లేదా ఉంటున్న వ్యక్తి, ఎవరైతే వారు, ఇతరత్రా-

(a) భారతదేశం బయట ఉపాధి పొందేందుకు, లేదా

(b) భారతదేశంలో ఉండటానికి వచ్చిన లేదా ఉంటున్న వ్యక్తి, ఎవరైతే వారు, లేదా

(c) ఏదైనా ఇతర ఉద్దేశం కోసం, ఇలాంటి పరిస్థితుల్లో అనిశ్చిత కాలం పాటు భారతదేశం బయట ఉండాలనే ఉద్దేశాన్ని సూచించిన ఇలాంటి పరిస్థితుల్లో;

(ii) ఎవరైనా వ్యక్తి లేదా భారతదేశంలో రిజిస్టరు చేయబడిన లేదా నమోదు చేయబడిన ఏదైనా కార్పొరేట్

(iii) భారతదేశం బయట నివసిస్తున్న వ్యక్తికి చెందిన లేదా నియంత్రిస్తున్న కార్యాలయం, బ్రాంచి లేదా ఏజెన్సీ,

(iv) భారతదేశంలో నివసిస్తున్న వ్యక్తికి చెందిన లేదా నియంత్రిస్తున్న కార్యాలయం, బ్రాంచి లేదా ఏజెన్సీ,

కార్డు రకం-వారీగా కార్డు వివరాలు:

క్ర.సంఖ్య	విశిష్టతలు	మల్టీకరెన్సీ ఫోరెక్స్‌ప్లస్ కార్డు	రేగాలియా ఫోరెక్స్‌ప్లస్ కార్డు	ఐఎస్ఐసి స్టూడెంట్ మల్టీకరెన్సీ ఫోరెక్స్‌ప్లస్ కార్డు	హజ్ ఉమ్రా ఫోరెక్స్‌ప్లస్ కార్డు
1	చిప్ మరియు స్వైప్ పే	అవును	అవును	అవును	అవును
2	కాంటాక్ట్‌లెస్ పే	అవును	అవును	అవును	అవును
3	కార్డు రకం	మల్టీ-కరెన్సీ కార్డు	సింగిల్ కరెన్సీ కార్డు	మల్టీ-కరెన్సీ కార్డు	సింగిల్ కరెన్సీ కార్డు
4	కరెన్సీల సంఖ్య	ఒక కార్డులో 22 కరెన్సీ వాలెట్‌లు లభిస్తాయి	1	ఒక కార్డులో 22 కరెన్సీ వాలెట్‌లు లభిస్తాయి	1
5	కరెన్సీ	ఆస్ట్రేలియన్ డాలర్, ఎఇడి (దిర్‌హామ్స్), కెనడియన్ డాలర్, యూరో, హాంగ్‌కాంగ్ డాలర్, జపనీస్ యెన్, సింగపూర్ డాలర్, స్టెర్లింగ్ పౌండ్, స్విస్ ఫ్రాంక్, స్వీడిష్ క్రోనా, థాయ్‌లాండ్ బహత్, సౌత్ ఆఫ్రికన్ రండ్, ఒమని రియాల్, న్యూజిలాండ్ డాలర్, డానిష్ క్రోన్, నార్వేజియన్ క్రోన్, సౌదీ రియాల్, కువైట్ దినార్ మరియు యుఎస్ డాలర్	యుఎస్‌డి (ఎంసిపై కార్డులో పేర్కొన్న ఏవైనా ఇతర కరెన్సీల్లోకి మార్పిడి చేసుకోవచ్చు.	ఆస్ట్రేలియన్ డాలర్, ఎఇడి (దిర్‌హామ్స్), కెనడియన్ డాలర్, యూరో, హాంగ్‌కాంగ్ డాలర్, జపనీస్ యెన్, సింగపూర్ డాలర్, స్టెర్లింగ్ పౌండ్, స్విస్ ఫ్రాంక్, స్వీడిష్ క్రోనా, థాయ్‌లాండ్ బహత్, సౌత్ ఆఫ్రికన్ రండ్, ఒమని రియాల్, న్యూజిలాండ్ డాలర్, డానిష్ క్రోన్, నార్వేజియన్ క్రోన్, సౌదీ రియాల్, కువైట్ దినార్ మరియు యుఎస్ డాలర్	సౌదీ రియాల్
6	క్రాస్ కరెన్సీ మార్క్అప్	కార్డులో లభించే కరెన్సీ కంటే లావాదేవీ కరెన్సీ భిన్నంగా ఉంటుంది, క్రాస్-కరెన్సీ చార్జీ 2% మార్క్ అప్.	0%	కార్డులో లభించే కరెన్సీ కంటే లావాదేవీ కరెన్సీ భిన్నంగా ఉంటుంది, క్రాస్-కరెన్సీ చార్జీ 2% మార్క్ అప్.	3%

7	**గడువు ముగింపు**	కార్డు ఇండెంట్ తేదీ నుంచి 5 సంవత్సరాలు	కార్డు ఇండెంట్ తేదీ నుంచి 5 సంవత్సరాలు	కార్డు ఇండెంట్ తేదీ నుంచి 2సంవత్సరాలు	కార్డు ఇండెంట్ తేదీ నుంచి 5 సంవత్సరాలు

<u>హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఫోరెక్స్‌ప్లస్ కార్డుకు నియమ నిబంధనలు</u>

నిర్వచనాలు

ఈ డాక్యుమెంటులోని ఈ క్రింది పదాలకు మరియు పదబంధాలకు వాటికి వ్యతిరేక అర్థం ఉంది, సందర్భం సూచిస్తే తప్ప

1. ‘‘బ్యాంక్” అంటే హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ అని అర్థం, ఇది కంపెనీల చట్టం, 1956 క్రింద భారతదేశంలో బ్యాంకింగ్ కంపెనీగా నమోదు చేయబడింది. దీని రిజిస్టర్డు కార్యాలయం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్, ముంబయి- 400 013, ఇండియా చిరునామాలో ఉంది మరియు దీని వారసులు మరియు నియుక్తులు కలిసివున్నారు.
2. ‘కార్డు’ అంటే వీసా/మాస్టర్‌కార్డుకు సంబంధించి కస్టమర్‌కి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ జారీచేసిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఫోరెక్స్‌ప్లస్ కార్డు అని అర్థం.
3. ‘కార్డుహోల్డర్’ అంటే కార్డు ఉపయోగించేందుకు బ్యాంకు అధీకృతం ఇచ్చిన కస్టమర్ అని అర్థం.
4. ‘ఇడిసి టెర్మినల్’ అంటే కార్డు లావాదేవీలను సంభాళించగల, అంటే ఎటిఎం పిన్ (ఈ క్రింద నిర్వచించబడింది), ప్యాడ్‌లు మరియు డివైస్‌లను నడపడానికి అవసరమైన సాఫ్ట్‌వేర్‌తో సహా ఎలక్ట్రానిక్ డ్రాఫ్ట్ క్యాప్చర్ (ఇడిసి) టెర్మినల్, ప్రింటర్‌లు, ఇతర పెరిఫెరల్స్ మరియు యాక్సెసరీలు మరియు విదేశాల్లో (ఇండియా, నేపాల్ మరియు భూటాన్ మినహా) మర్చంట్ ఎస్టాబ్లిష్‌మెంట్స్‌లో లావాదేవీని ప్రాసెస్ చేసే సామర్థ్యం ఉన్న పాయింట్ ఆఫ్‌సేల్ ఎలక్ట్రానిక్ డేటా అని అర్థం.
5. ‘అంతర్జాతీయ లావాదేవీలు’ అంటే కార్డుహోల్డర్ కార్డుపై భారతదేశం, నేపాల్ మరియు భూటాన్ బయట చేసిన లావాదేవీలని అర్థం.
6. ‘మర్చంట్’ అంటే మర్చంట్ ఎస్టాబ్లిష్‌మెంట్‌ని కలిగివున్న లేదా నిర్వహిస్తున్న లేదా ఆపరేట్ చేస్తున్న ఏదైనా సంస్థ అని అర్థం.
7. ‘మర్చంట్ ఎస్టాబ్లిష్‌మెంట్‌లు’ అంటే ఎక్కడ ఉన్నప్పటికీ లేదా రిజిస్టరు చేయబడినప్పటికీ, కార్డును హానర్ చేసే ఎస్టాబ్లిష్‌మెంట్‌లు లేదా సదుపాయం అని అర్థం మరియు వీటిల్లో ఇతర వాటితో పాటు స్టోర్స్, షాప్‌లు, రెస్టారెంట్‌లు, హోటళ్ళు ఎయిర్‌లైన్ సంస్థలు, ఈ-కామర్స్ వెబ్‌సైట్‌లు, వీసా/మాస్టర్‌కార్డును హానర్ చేస్తున్నట్లుగా ప్రకటించినవి.
8. ‘నిబంధనలు’ అనే పదం ఈ డాక్యుమెంటులో తెలియజేసిన విధంగా కార్డు ఉపయోగించడానికి నియమ నిబంధనలను సూచిస్తోంది.
9. ‘లావాదేవీలు’ అంటే కార్డుహోల్డర్ కార్డు ఉపయోగించి లావాదేవీ అమలుపరచవలసిందిగా ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా బ్యాంకుకు ఇచ్చిన ఏదైనా సూచన అని అర్థం.
10. వీసా అంటే చిహ్నం వీసా ఇంటర్నేషనల్‌కి చెందినదని అర్థం.
11. మాస్టర్‌కార్డు అంటే చిహ్నం ప్రపంచవ్యాప్తంగా మాస్టర్‌కార్డు ఇన్‌కార్పొరేటెడ్ లేదా మాస్టర్‌కార్డు అని అర్థం.

12. వీసా/ప్లస్/మాస్టర్ కార్డు ఎటిఎం నెట్‌వర్క్' అంటే ఎటిఎంలు అని అర్థం, ఎక్కడ ఉన్నప్పటికీ, వీసా/మాస్టర్‌కార్డును ఇది హానర్ చేస్తుంది మరియు వీసా/ప్లస్/మాస్టర్ కార్డు సింబల్స్‌ని ప్రదర్శిస్తుంది.
13. ఈ డాక్యుమెంటులో, పుంలింగంలో ప్రస్తావించిన కార్డుదారుకు రిఫరెన్స్‌లన్నిటిలో స్త్రీలింగం/ట్రాన్స్‌జెండర్ లింగం కూడా ఉన్నాయి.
14. లావాదేవీ: లావాదేవీల్లో నగదు విత్‌డ్రాయల్స్, మర్చంట్ ఎస్టాబ్లిష్‌మెంట్స్‌లో చేసిన కొనుగోళ్ళు/పొందిన సర్వీసులకు చెల్లింపు, ఎటిఎంలు మరియు/లేదా మర్చంట్ ఎస్టాబ్లిష్‌మెంట్స్‌లో కార్డు ఉపయోగించుకోవడం ద్వారా ఇతర సర్వీసులు పొందడం ఉంటాయి.
15. పర్సనల్ ఐడెంటిఫికేషన్ నంబరు (పిన్): నగదు విత్‌డ్రా చేసుకునేందుకు మరియు ఎటిఎంలలో బ్యాలెన్స్ విచారణ కొరకు ఉపయోగించుకునేందుకు పిన్‌ని మరియు ప్రీపెయిడ్‌కార్డు నెట్‌బ్యాంకింగ్‌కి లాగిన్ చేసేందుకు ఐపిన్‌ని కార్డుహోల్డర్‌కి బ్యాంక్ ఒక పిన్ కేటాయిస్తుంది. ఇక్కడ ఇవ్వబడిన నిబంధనల ప్రకారం ప్రీపెయిడ్‌కార్డు నెట్‌బ్యాంకింగ్ పోర్టల్‌ని ఉపయోగించి ఎటిఎం పిన్‌ని మార్చుకునే హక్కు కార్డుహోల్డర్‌కి ఉంది. ఎటిఎం పిన్/ఐపిన్‌ని గోప్యంగా ఉంచుకోవలసిన బాధ్యత కార్డుహోల్డర్‌ది. కార్డును అనధికారికంగా ఉపయోగిస్తే బ్యాంకు బాధ్యత వహించదు.

కార్డుకు అర్హత, దరఖాస్తు చేసే/పొందే విధానం మరియు జారీ షరతులు

16. ఏదైనా బ్రాంచ్, ఆన్‌లైన్ డిజిటల్ చానల్స్, బ్యాంక్ ప్రతినిధి లేదా ఎప్పటికప్పుడు బ్యాంక్ నిర్ధారించినట్లుగా భారతదేశంలో ఎంపికచేసిన మనీ చేంజర్స్ ద్వారా ఫోరెక్స్‌ప్లస్ కార్డును జారీచేయవలసిందిగా ఏ వ్యక్తి అయినా (భారతదేశంలో నివసిస్తున్నవారు) దరఖాస్తు చేయవచ్చు.
17. కార్డు కోసం దరఖాస్తు చేసే వ్యక్తి సంపూర్ణంగా సంతకం చేసిన దరఖాస్తు ఫారం పూర్తి చేసి సమర్పించవలసి ఉంటుంది, మరియు ఇలాంటి డాక్యుమెంట్లు అన్నిటినీ ఎప్పటికప్పుడు బ్యాంకుకు కావలసినట్లుగా లేదా ఆవశ్యకత ఉన్నట్లుగా కూడా సమర్పించాలి.
18. దరఖాస్తుదారుకు బ్యాంకు జారీచేసిన విధంగా కార్డు, బ్యాంక్ యొక్క ప్రాపర్టీగా ఉండిపోతుంది మరియు బదిలీ చేయడం కుదరదు మరియు వెనుక వైపున కార్డుహోల్డర్ యొక్క సంతకం కార్డుపై ఉన్నప్పుడు మాత్రమే మరియు కార్డుహోల్డర్ మర్చంట్ ఎస్టాబ్లిష్‌మెంట్‌లో సమర్పించిన మీదట మర్చంట్ ఎస్టాబ్లిష్‌మెంట్‌ల్లో హానర్ చేయబడుతుంది.
19. వర్తించే చట్టాల్లోని ప్రొవిజన్‌లు (విదేశీ మారకద్రవ్యం నిర్వహణ చట్టం, 1999తో సహా), నియమాలు, నిబంధనలు మరియు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీచేసినట్లుగా, ప్రివెన్షన్ ఆఫ్ మనీ-లాండరింగ్ చట్టం, 2002 మరియు ఎప్పటికప్పుడు అమలులో ఉన్న ఏదైనా ఇతర చట్టం క్రింద ప్రొవిజన్‌లను కార్డు దరఖాస్తుదారుడు అనువర్తించడానికి లోబడి ఉంటుంది.

నియమ నిబంధనల వర్తింపు

20. ఫోరెక్స్‌ప్లస్ కార్డును జారీచేయడం మరియు ఉపయోగించడం వర్తించే చట్టాల్లోని నిబంధనలను (విదేశీ మారకద్రవ్యం నిర్వహణ చట్టం, 1999తో సహా), నియమాలు, నిబంధనలు మరియు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీచేసినట్లుగా నిర్దేశనలు లేదా ఎప్పటికప్పుడు అమలులో ఉన్న ఏదైనా ఇతర చట్టం క్రింద ప్రొవిజన్‌లను కార్డుహోల్డర్ అనువర్తించడానికి లోబడి ఉంటుంది.

21. ఫోరెక్స్‌ప్లస్ కార్డును ఉపయోగించడం ఖచ్చితంగా ఆర్‌బిఐ యొక్క ఎక్స్‌చేంజ్ నియంత్రణ రెగ్యులేషన్లు మరియు ప్రివెన్షన్ ఆఫ్ మనీ-లాండరింగ్ చట్టం, 2002 ప్రకారం ఉంటుంది. ఒకవేళ కార్డుహోల్డర్ వీటిని అనువర్తించకపోతే, తన విచక్షణ మరకు, ఆర్‌బిఐ సందర్భంలో కార్డును కలిగివుండకుండా కార్డుహోల్డర్‌ని డీబార్ చేసే, మరియు కార్డును రద్దుచేసే మరియు ఉపసంహరించే హక్కు బ్యాంకుకు ఉంది, మరియు విదేశీ మారకద్రవ్యం రెగ్యులేషన్‌కి సంబంధించి, విదేశీ మారకద్రవ్యం నిర్వహణ చట్టం, 1999, ప్రివెన్షన్ ఆఫ్ మనీ-లాండరింగ్ చట్టం, 2002 మరియు ఎప్పటికప్పుడు అమలులో ఉన్న ఏదైనా ఇతర చట్టం మరియు/లేదా రెగ్యులేషన్ క్రింద చర్యకు కార్డుహోల్డర్ బాధ్యుడు అవుతారు.
22. ఇండియా, నేపాల్ మరియు భూటాన్‌లో విదేశీ కరెన్సీ లావాదేవీలకు చెల్లింపు చేసేందుకు ఫోరెక్స్‌ప్లస్ కార్డును ఉపయోగించకూడదు, అంటే నేపాల్ మరియు భూటాన్‌లో కార్డు ఉపయోగించేటప్పుడు, లావాదేవీల కరెన్సీ ఆ దేశాల్లోని స్థానిక కరెన్సీలో లేదా భారతీయ రూపాయల్లో ఉండాలి.
23. ఎక్స్‌చేంజ్ కంట్రోల్ రెగ్యులేషన్‌ని అమలుచేయకపోవడం లేదా ఇతర కారణంతో కార్డు రద్దుచేయబడితే, భారతదేశంలో లేదా విదేశంలో కార్డును ఉపయోగించడానికి చేయబడిన ఏదైనా ప్రయత్నానికి, ఈ కారణంగా కార్డు డిజానర్ కావడానికి బ్యాంకు బాధ్యురాలు కాదు మరియు సమర్పించిన మీదట రద్దుచేసిన కార్డును తీసుకునే హక్కు సంబంధిత మర్చంట్‌కి ఉంది.
24. ఎప్పటికప్పుడు ఆర్‌బిఐ తెలియజేసిన విధంగా విదేశీ ఎంటైటిల్‌మెంట్స్ లోపల, ఇవ్వబడే చట్టబద్ధ వ్యక్తిగత ఖర్చులన్నిటికీ. విదేశాలకు వెళతున్న కార్డుహోల్డర్ ఫోరెక్స్‌ప్లస్ కార్డును ఉపయోగించుకోవచ్చు. విదేశీ పర్యటనలో తీసిన మొత్తం ఎక్స్‌చేంజ్ హక్కుకు మించి ఉండకూడదు. విదేశంలో కొన్న సరుకులను భారతదేశంలోకి దిగుమతి చేసుకోవడం, సంబంధిత సమయంలో అమలులో ఉన్న బ్యాగేజి నిబంధనలు/ఎగ్జిమ్ పాలసీకి లోబడి ఉంటుంది. బ్యాంకు యొక్క అధీకృత డీలర్ బ్రాంచిల నుంచి ఎక్స్‌చేంజ్ హక్కును నిర్ధారించుకోవాలి (పర్యటనకు ముందు). రెమిటన్స్‌లు చేయడానికి కార్డును ఉపయోగించకూడదు, అమలులో ఉన్న నిబంధనల ప్రకారం వీటికి ఎక్స్‌చేంజ్ విడుదల చేయడం అనుమతించబడదు. ఇండియా, నేపాల్ మరియు భూటాన్‌లో రిజిస్టరు చేసుకున్న మర్చంట్‌ల్లో కార్డు ఉపయోగించి ఏవైనా చెల్లింపులు/లావాదేవీలు చేయడాన్ని బ్యాంక్ అనుమతించదు.
25. ఎప్పటికప్పుడు అమలులో ఉన్న వర్తించే చట్టాలు, నియమ నిబంధనలను అతిక్రమిస్తే, సంబంధిత అదికారులకు కార్డుహోల్డర్ మాత్రమే బాధ్యులవుతారు. ఎప్పటికప్పుడు అమలులో ఉన్న వర్తించే చట్టాలు, నియమ నిబంధనలను కార్డుహోల్డర్ పాటించకపోవడం వల్ల ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా కలిగే ఏదైనా నష్టం, డేమేజ్‌కి బ్యాంకు బాధ్యత వహించదు.
26. ఎప్పటికప్పుడు అమలులో ఉన్న వర్తించే చట్టాలు, నియమ నిబంధనలను కార్డుహోల్డర్ పాటించకపోవడం వల్ల అయ్యే వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులు మరియు అన్ని చర్యలు, క్లెయిమ్‌ల నుంచి బ్యాంకుకు నష్టపూర్తి చేయడానికి కార్డుహోల్డర్ ఇందుమూలంగా అంగీకరిస్తున్నారు.
27. ఒకవేళ కార్డు రద్దయితే (లేదా దానిని ఉపయోగించడం సస్పెండ్ చేయబడితే, ఎప్పటికప్పుడు అమలులో ఉన్న వర్తించే చట్టాలు, నియమ నిబంధనలను లేదా ఇతర వాటిని కార్డుహోల్డర్ పాటించకపోవడం వల్ల), కార్డు ఉపయోగించబడటం/ఉపయోగించబడటానికి ప్రయత్నించడం, ఈ కారణంగా కార్డు హానర్ కాకపోవడం లేదా ఇతరవి జరిగితే బ్యాంకు బాధ్యత వహించదు. రద్దుచేయబడిన (మరియు/లేదా సస్పెండ్ చేయబడిన) కార్డును ఇలాంటి వ్యక్తి మరియు/లేదా కార్డుహోల్డర్ తన వ్యక్తిగత హోదాలో సమర్పించిన మీదట డిజానర్ అయ్యే ప్రమాదం ఉంది.

28. బ్యాంకుకు మరియు కార్డుహోల్డర్‌కి మధ్య బంధాన్ని ప్రభావితం చేస్తున్న చట్టాలు, నియమ నిబంధనల్లో మార్పు ఉంటే, బ్యాంకు వెబ్‌సైట్‌లో ప్రదర్శించడం ద్వారా ఇలాంటి మార్పును కార్డుహోల్డర్‌కి బ్యాంక్ తెలియజేస్తుంది మరియు ఇలా ప్రదర్శించడం సవరించబడిన చట్టాలు, నియమ నిబంధనల్లో మార్పు గురించి కార్డుహోల్డర్‌కి చెల్లుబాటయ్యే నోటీసుగా పరిగణించబడుతుంది.

చెల్లుబాటు

29. ఫోరెక్స్‌ప్లస్ కార్డు భారతదేశం, నేపాల్ మరియు భూటాన్ బయట చెల్లుతుంది. అయితే ఇండియా, నేపాల్ మరియు భూటాన్‌లో రిజిస్టరు అయిన మర్చంట్‌లకు చెల్లింపులు చేయడానికి కార్డు చెల్లదు.
30. కార్డు గడువు ముగిసే సంవత్సరపు నెలలో ఆఖరి రోజు వరకు, ఇది కార్డుపై సూచించబడింది, కార్డు చెల్లుతుంది. కార్డు గడువు ముగిసిన మీదట, మ్యాగ్నెటిక్ స్ట్రిప్ మరియు చిప్ ద్వారా కార్డును సగానికి అడ్డంగా కట్ చేయడం ద్వారా కార్డుహోల్డర్ నాశనం చేయాలి. కార్డును రెన్యువల్ చేయలేరు. కస్టమర్ కొత్త కార్డు కొరకు దరఖాస్తు చేయాలి.
31. నెట్‌వర్క్ పార్ట్‌నర్స్ (వీసా/మాస్టర్ కార్డు), విదేశంలో ఎటిఎం నెట్‌వర్క్ మరియు విదేశంలో ఉన్న ఏదైనా మర్చంట్ ఎస్టాబ్లిష్‌మెంట్‌లో సభ్యులుగా ఉన్న బ్యాంకుల ఎటిఎం దేనిలోనైనా కార్డు స్వీకరించబడుతుంది.
32. వీసా/మాస్టర్‌కార్డు కార్డును ఆమోదించడం నెట్‌వర్క్ భాగస్వామి (వీసా/మాస్టర్‌కార్డు) మార్గదర్శనంలో ఉంటుంది మరియు దీని గురించిన సమాచారం తన వెబ్‌సైట్‌లో లభిస్తుంది. కార్డును ఉపయోగించుకోవాలనుకుంటున్న దేశాలు/నగరాల్లో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఫోరెక్స్‌ప్లస్ కార్డు ఆమోదించబడిన విషయాన్ని కార్డుహోల్డర్‌లు చెక్ చేసుకుంటారని భావించబడుతోంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఫోరెక్స్‌ప్లస్ కార్డును ఏదైనా దేశంలోని మర్చంట్ ఎస్టాబ్లిష్‌మెంట్‌లో లేదా ఎటిఎంలో ఆమోదించబడటానికి/ఆమోదించబడకపోవడానికి బ్యాంకు బాధ్యత వహించదు.
33. ఈ నియమ నిబంధనల్లో తెలియజేసిన వాటికి కాకుండా ఏదైనా అనధికారిక లొకేషన్‌లో లేదా ఏదైనా ఉద్దేశానికి కార్డు ఉపయోగించడం ఖచ్చితంగా నిషేధించబడింది మరియు కార్డును బ్యాంకు రద్దుచేయడంతో సహా ఇతర పర్యవసానాలకు దారితీయొచ్చు.

కార్డు యొక్క కరెన్సీ

34. విశిష్టతల్లో తెలియజేసినట్లుగా కార్డులో కరెన్సీ వాలెట్‌లు ఫోరెక్స్‌ప్లస్ కార్డుకు ఉంటాయి. అయితే, ముందుగా నోటీసు ఏదీ జారీచేయకుండానే, లభించే కరెన్సీల సంఖ్యను తన స్వీయ విచక్షణ మేరకు తగ్గించుకునేందుకు లేదా పెంచుకునేందుకు బ్యాంకుకు హక్కు ఉంది.
35. కార్డుహోల్డర్‌కి, లేదా సంపూర్ణంగా అధీకతం ఇవ్వబడిన ఎవరైనా ఇతర వ్యక్తికి, కార్డుకు విలువను లోడ్ చేసే ఆప్షన్ ఉంది.
36. ఫండింగ్ అకౌంట్ హోల్డర్ పేరు మరియు ఫోరెక్స్‌ప్లస్ కార్డు దరఖాస్తుదారు పేరు ఒకేలా ఉండాలి. ఒకవేళ పేరు సరిపోలకపోతే, లోడ్/రీలోడ్ అభ్యర్థన తిరస్కరించబడుతుంది, మరియు ఫండ్స్ కార్డుహోల్డర్ యొక్క అకౌంట్‌కి రెండు (2) పని దినాల లోపు తిరిగి రివర్స్ చేయబడతాయి.
37. కార్డు చెల్లుబాటయ్యే కాలంలో విదేశీ మారకద్రవ్యంతో కార్డును ఎప్పటికప్పుడు బ్యాంకుకు అవసరమైన విధంగా ఫార్మాట్‌లో లోడ్ ఇన్‌స్ట్రక్షన్ ఇవ్వడం ద్వారా కార్డుహోల్డర్, లేదా సంపూర్ణంగా అధీకృతం ఇవ్వబడిన ఎవరైనా ఇతర వ్యక్తి లోడింగ్/అన్‌లోడింగ్ చేయవచ్చు.

38. సూచనలు ఒకసారి ఇవ్వబడితే అంతిమం మరియు కార్డుహోల్డర్ దీనికి కట్టుబడాలి మరియు బ్యాంక్ యొక్క సమ్మతి లేకుండా దీనిని మార్చడానికి లేదా రద్దుచేయడానికి కార్డుహోల్డర్‌కి హక్కు లేదు. పైన ఇవ్వబడిన వాటికి భంగం కలగకుండా, సూచనల రద్దు లేదా మార్పు చేయడం వల్ల కలిగే ఏదైనా నష్టాన్ని కార్డుహోల్డర్ భరించాలి.

ప్రీపెయిడ్ నెట్‌బ్యాంకింగ్ సదుపాయం

39. ఫోరెక్స్‌ప్లస్ కార్డును జారీచేసిన సమయంలో, కార్డుహోల్డర్‌కి ఐపిఎన్ కూడా జారీచేయబడుతుంది, భవిష్యత్తులో జరిపే లావాదేవీలన్నిటికీ కార్డుకు సంబంధించి అందించబడే ప్రీపెయిడ్ కార్డు నెట్‌బ్యాంకింగ్ పోర్టల్ సర్వీసులకు దీనితో ప్రవేశసౌలభ్యం కలిగివుండటానికి కార్డుహోల్డర్‌కి హక్కు ఉంటుంది.

40. ఒక కరెన్సీ వాలెట్‌లో ఉన్న బ్యాలెన్స్‌లను మరొక కరెన్సీ వాలెట్‌కి ప్రీపెయిడ్‌కార్డు నెట్‌బ్యాంకింగ్ ద్వారా బదిలీ చేయవచ్చు, ఇలా బ్యాలెన్స్‌ని బదిలీ చేసే సమయంలో బ్యాంక్ నిర్ధారించిన మరియు తెలియజేసిన వర్తించే కరెన్సీ మార్పిడి రేటుకు చేయవచ్చు. అంతర్జాతీయ ట్రిప్‌లో మాత్రమే వ్యక్తిగత వినియోగం కోసం పాయింట్ ఆఫ్ సేల్ (పిఒఎస్/ఎటిఎం నగదు ఉపసంహరణ/ఈ-కామర్స్ లావాదేవీలు జరిపేందుకు సంబంధిత దేశంలో లావాదేవీ చేసేందుకు కార్డుహోల్డర్‌కి కావలసినట్లుగా మాత్రమే ఆన్‌లైన్ వాలెట్ టు వాలెట్ బదిలీ చేయడం యొక్క ఉద్దేశం అయివుండాలి.

41. స్పెక్యులేటివ్ లాభాలు గడించే ఉద్దేశంతో కార్డుహోల్డర్ ఏదైనా వాలెట్-టు-వాలెట్ లావాదేవీ చేస్తే మరియు గరిష్ట ఫోరెక్స్ ఎక్స్‌చేంజ్ గెయిన్ పొందడాన్ని వినియోగించుకుంటే శాశ్వతంగా కార్డును బ్లాక్ చేసే మరియు కార్డుహోల్డర్ సంపాదించిన ఏదైనా మొత్తాన్ని కార్డును డెబిట్ చేయడం ద్వారా రికవరి చేసే హక్కు బ్యాంకుకు ఉంది.

42. ప్రీపెయిడ్‌కార్డు నెట్‌బ్యాంకింగ్ సర్వీసు ద్వారా, వీసా/ప్లస్/మాస్టర్‌కార్డు ఎటిఎం నెట్‌వర్క్‌లో సభ్యులుగా ఉన్న, ఏదైనా బ్యాంక్ యొక్క ఎటిఎంకి (అంతర్జాతీయం) యాక్సెస్ పొందడానికి కార్డుహోల్డర్‌కి అవసరమైన ఎటిఎం పిన్‌ని కస్టమైజ్ చేసుకునే హక్కు కూడా కార్డుహోల్డర్‌కి ఉంది.

43. ఎటిఎం పిన్/ఐపిన్‌ని మార్చుకునే మరియు సురక్షితంగా ఉంచుకునే స్వీయ బాధ్యత కార్డుహోల్డర్‌కి ఉందని స్పష్టం చేయడమైనది.

44. కల్పించబడుతున్న ఎలక్ట్రానిక్ సదుపాయాలు ఏవైనా పూర్తిగా కార్డుహోల్డర్ యొక్క సౌలభ్యం కోసం మాత్రమేనని కార్డుహోల్డర్ అర్థంచేసుకోవాలి. ఇలాంటి ఎలక్ట్రానిక్ పద్ధతుల ద్వారా కమ్యూనికేషన్ మూడవ పక్షాలు అనధికారికంగా యాక్సెస్ పొందడం వల్ల మరియు/లేదా ట్రాన్స్‌మిషన్‌లో ఎర్రర్స్ వల్ల కమ్యూనికేషన్‌లో నష్టం లేదా మార్పు వల్ల జోక్యానికి లేదా మార్పుకు లోబడి ఉంటుందని కార్డుహోల్డర్ అంగీకరించారు మరియు ధృవీకరించారు. సంపూర్ణంగా అందిన ఇలాంటి కమ్యూనికేషన్‌పై ఆధారపడటానికి, మరియు ఇలాంటి కమ్యూనికేషన్ యొక్క ప్రామాణికతను, చెల్లుబాటును లేదా యథార్థతను స్వతంత్రంగా నిర్ధారించుకోకుండానే దీనిపై చర్య తీసుకునేందుకు బ్యాంకుకు హక్కు ఉందని స్పష్టం చేయడమైనది.

కార్డుహోల్డర్ బాధ్యతలు

45. కార్డుహోల్డర్ ఎల్లప్పుడూ కార్డును సురక్షితమైన చోట ఉంచాలి, మరియు కార్డును జారీచేసిన సమయంలో బ్యాంక్‌జారీచేసిన ఎటిఎం పిన్/ఐపిన్‌ని రహస్యంగా ఉంచుకోవాలి. ఎట్టిపరిస్థితుల్లోనూ మరొక వ్యక్తి ఎవ్వరైనా సరే

కార్డును ఉపయోగించేందుకు కార్డుహోల్డర్ అనుమతించకూడదు. కార్డు అందిన వెంటనే దాని వెనుక వైపున కార్డుహోల్డర్ సంతకం చేయాలి.

46. కార్డుకు సంబంధించి బ్యాంకు అమలుచేసిన ఏవైనా భద్రత చర్యలతో నిమిత్తం లేకుండా, యాక్టివేషన్ కోడ్ లేదా ఎటిఎం పిన్/ఐపిన్‌ని ఇలాంటి మరొక వ్యక్తికి కార్డుహోల్డర్ వెల్లడించడం వల్ల ఆ వ్యక్తి కార్డును దుర్వినియోగం చేస్తే బ్యాంకు బాధ్యత వహించదు.

47. వ్యక్తిగత గుర్తింపు నంబరు (పిన్): ఎటిఎంల్లో నగదు ఉపసంహరణలకు మరియు బ్యాలెన్స్ విచారణకు ఉపయోగించేందుకు కార్డుహోల్డర్‌కి పిన్‌ని బ్యాంకు కేటాయిస్తుంది. ప్రీపెయిడ్‌కార్డు నెట్‌బ్యాంకింగ్ సదుపాయాలను ఉపయోగించి, ఇక్కడ ఇవ్వబడిన నిబంధనల ప్రకారం ఎటిఎం పిన్‌ని మార్చే హక్కు కార్డుహోల్డర్‌కి ఉంది. ఎటిఎం పిన్/ఐపిన్‌ని గోప్యంగా ఉంచుకోవలసిన బాధ్యత కార్డుహోల్డర్‌ది. కార్డును ఎవరైనా అనధికారికంగా ఉపయోగిస్తే బ్యాంక్ బాధ్యత వహించదు.

48. కార్డుకు సంబంధించి బ్యాంకు మంజూరు చేసిన సదుపాయాలన్నిటికీ మరియు కార్డును ఉపయోగించడానికి సంబంధించిన చార్జీలన్నిటికీ కార్డుహోల్డర్ బాధ్యులవుతారు.

49. ఒకవేళ, స్టేట్‌మెంట్‌లో సూచించిన ఏదైనా చార్జ్‌కి సంబంధించి కార్డుహోల్డర్‌కి ఏదైనా వివాదం ఉంటే, స్టేట్‌మెంట్ తేదీ నుంచి 30 రోజుల లోపు బ్యాంకుకు కార్డుహోల్డర్ వివరాలు ఇవ్వాలి. ఈ విషయంలో విఫలమైతే, చార్జీలన్నీ ఆమోదయోగ్యమైనవని మరియు ఆర్డరులో ఉన్నాయని పరిగణించడం జరుగుతుంది. బ్యాంక్ తన స్వీయ విచక్షణ మేరకు 30 రోజుల కంటే పురాతనమైన చార్జీలపై వివాదాలు వేటినైనా ఆమోదించకపోవచ్చు.

50. కార్డుహోల్డర్ మరియు/లేదా కార్పొరేట్/ఎంటర్‌ప్రైజ్ బ్యాంకుకు చెల్లించవలసివున్న సొమ్ము ఏదైనా, వేరేగా చెల్లించకపోతే, ఫోరెక్స్‌ప్లస్ కార్డుపై లభించే బ్యాలెన్స్ నుంచి బ్యాంక్ రికవర్ చేస్తుంది మరియు/లేదా బకాయివున్న మొత్తాన్ని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో కార్డుహోల్డరుకు ఉన్న ఏదైనా అకౌంట్ నుంచి డెబిట్ చేయడం జరుగుతుంది.

51. ఎట్టిపరిస్థితుల్లోనూ కార్డుహోల్డర్ కార్డును మరొక వ్యక్తి ఎవ్వరికీ బదిలీ చేయలేరు లేదా కేటాయించలేరు.

52. ఒకే కరెన్సీలో అనేక కార్డులను కొనడం అనుమతించబడదు.

53. ఫోరెక్స్‌ప్లస్ కార్డు/వాలెట్‌లో లోడ్ చేసిన ఫండ్స్‌కి సంబంధించి ఏదైనా వడ్డీ పొందడానికి కార్డుహోల్డర్‌కి హక్కు లేదు మరియు ఈ ఫండ్స్‌ని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో కార్డుహోల్డర్ డిపాజిట్ చేసినట్లు కాదు. కార్డుపై కార్డుహోల్డర్‌కి ఓవర్‌డ్రాఫ్ట్/క్రెడిట్ సదుపాయం పొందడానికి హక్కు ఉండదు.

54. ఏదైనా అక్రమ ఉద్దేశాలకు లేదా కొనుగోళ్ళకు, అంటే విదేశీ మారకద్రవ్యం రెగ్యులేషన్‌ల ప్రకారం ఆర్‌బిఐ అనుమతించని ఐటమ్స్/సర్వీసుల కొనుగోలుకు, డబ్బు చెల్లించడానికి కార్డును ఉపయోగించనని మీరు వాగ్దానం చేస్తున్నారు మరియు అంగీకరిస్తున్నాను.

ఖర్చుపెట్టని విదేశీ మారకద్రవ్యానికి సంబంధించి కార్డుహోల్డర్‌పై బాధ్యత

55. ఖర్చుచేయని/ఉపయోగించని విదేశీమారకద్రవ్యంని కార్డుహోల్డర్ ఇది అందిన/రియలైజ్ అయిన/కొన్న/అక్విజిషన్ చేసిన తేదీ నుంచి 180 రోజుల లోపు లేదా భారతదేశానికి తిరిగొచ్చిన తరువాత విదేశీ మారకద్రవ్యం నిర్వహణ (విదేశీమారకద్రవ్యం రియలైజేషన్, రిపాట్రియేషన్ మరియు సరెండర్) నిబంధనలు, 2015 ప్రకారం బ్యాంకుకు సరెండర్ చేయాలి మరియు స్వదేశానికి పంపాలి.

ఉపయోగించుకోని బ్యాలెన్స్ రిడంప్షన్

56. వర్తించే ఆర్‌బిఐ నిర్దేశనల ప్రకారం కొన్ని మొత్తాలను అట్టిపెట్టుకోవడానికి లోబడి కార్డు జారీచేయబడిన కార్డుహోల్డర్ అభ్యర్థన చేసిన వెంటనే కార్డులో ఉపయోగించుకోకుండా ఉన్న అవుట్‌స్టాండింగ్ బ్యాలెన్స్‌ని బ్యాంక్ రిడీమ్ చేస్తుంది.

కార్డులు పోగొట్టుకొనుట లేదా దొంగిలించబడుట

57. కార్డు పోయిందని లేదా దొంగిలించబడిందని లేదా దుర్వినియోగం చేయబడిందని కార్డుహోల్డర్ నమ్మితే, వెంటనే బ్యాంక్ యొక్క కస్టమర్ కేర్ సెంటర్‌లో బ్యాంకుకు కార్డుహోల్డర్ తెలియజేయాలి.

58. కార్డు పోగొట్టుకున్నా లేదా దొంగిలించబడినా లేదా దుర్వినియోగం చేయబడినా, ఇవ్వబడిన టోల్‌ఫ్రీ నంబర్లకు (ఇక్కడ క్లిక్ చేయండి) కాల్ చేయడం ద్వారా లేదా ఇవ్వబడిన ప్రీపెయిడ్ కార్డు నెట్‌బ్యాంకింగ్ యాక్సెస్ ద్వారా లేదా దగ్గరలో ఉన్న బ్రాంచిని సందర్శించడం ద్వారా కార్డుహోల్డర్ వెంటనే కార్డును హాట్‌లిస్టులో పెట్టాలి. కార్డును పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన తరువాత కార్డుపై ఏవైనా అనధికారిక లావాదేవీలు జరిగినా కూడా, కార్డుహోల్డర్ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలి మరియు ఆ తరువాత ఒక కాపీని బ్యాంకుకు పంపాలి. కార్డును హాట్‌లిస్టులో పెట్టేంత వరకు కార్డుపై అయిన చార్జీలన్నిటికీ కార్డుహోల్డర్ బాధ్యులవుతారు.

ఒకవేళ కార్డుపై సంతకం చేయకుండా ఉంటే, దానిపై అయిన చార్జీలన్నిటికీ కార్డుహోల్డర్ బాధ్యుడవుతారు. తగు విధంగా నిర్ధారణ చేసుకున్న తరువాత బ్యాంకు ఆ కార్డును శాశ్వతంగా సస్పెండ్ చేస్తుంది మరియు ఈ విషయంలో కార్డుహోల్డర్‌కి కలిగిన ఏదైనా అసౌకర్యానికి బాధ్యత వహించదు. ఇలాంటి వర్తమానం అందిన వెంటనే బ్యాంకు ఆ కార్డును హాట్‌లిస్టులో పెడుతుంది/రద్దుచేస్తుంది.

59. కార్డుహోల్డర్ తన కార్డు విదేశంలో పోగొట్టుకుంటే మరియు అత్యవసరంగా నగదు అవసరమైతే, మరింత సమాయం కోసం 24*7 ఫోన్ బ్యాంకింగ్ నంబర్లకు (ఇక్కడ క్లిక్ చేయండి) కార్డుహోల్డర్ కాల్ చేయవచ్చు. లావాదేవీ సమయంలో దశలన్నిటిలో కరెన్సీ మార్పిడికి సంబంధించిన ఖర్చులన్నిటినీ కార్డుహోల్డర్ భరించాలి.

60. కార్డు పోయినట్లుగా, దొంగిలించబడినట్లుగా లేదా దెబ్బతిన్నట్లుగా రిపోర్టు చేయబడితే మరియు ఆ తరువాత దొరికితే, దీనిని వెంటనే మ్యాగ్‌స్ట్రిప్ మరియు చిప్ మీదుగా సగానికి ముక్కలు చేయాలని మరియు బ్యాంకుకు తిరిగివ్వాలని మరియు అది దుర్వినియోగం కాకుండా నిరోధించడానికి తగిన జాగ్రత్త తీసుకోవాలనే విషయాన్ని కార్డుహోల్డర్ గ్రహించాలి.

61. ఫోరెక్స్‌ప్లస్ కార్డు యొక్క భద్యత బాధ్యత కార్డుహోల్డర్‌ది మరియు దానిని సురక్షితంగా ఉంచేందుకు అవసరమైన చర్యలన్నిటినీ తీసుకోవాలి. ఒకవేళ పైన పేర్కొన్న చర్యలు ప్రశ్నార్థకంగా ఉన్నాయని బ్యాంక్ నిర్ధారిస్తే, పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన కార్డుపై ఆర్థిక బాధ్యత కార్డుహోల్డర్‌పై ఉంటుంది.

62. రీప్లేస్‌మెంట్ కార్డును బ్యాంకు జారీచేయవచ్చు, అయితే దీనికి సంబంధించిన నియమ నిబంధనలన్నిటిని కార్డుహోల్డర్ అన్ని అంశాల్లోనూ పాటించివుంటేనే.

ఎటిఎం ఉపయోగించుట

63. ఫోరెక్స్‌ప్లస్ కార్డును గోప్యమైన ఎటిఎం పిన్ సహాయంతో ఎటిఎం లొకేషన్‌లలో ఉపయోగించగలరు. ఎటిఎం పిన్‌ని ఎప్పుడూ ఏ వ్యక్తికి కూడా వెల్లడించకూడదు లేదా వేరొక వ్యక్తి ఎవరైనా దానిని కనుగొనగల చోట రాసిపెట్టకూడదు.

గోప్యమైన ఎటిఎం పిన్ ఎవరికైనా వెల్లడించినా లేదా తగినంత రక్షణగా ఉంచుకోకోపోయినా దానికి పూర్తి బాధ్యుడు కార్డుహోల్డరే. ఎటిఎం పిన్‌ని ఉపయోగించి నిర్వహించిన లావాదేవీలన్నిటికీ కార్డుహోల్డర్ బాధ్యుడు మరియు లావాదేవీల రికార్డుకు అతను కట్టుబడాలి.

64. విదేశంలో ఉన్న సంస్థలకు చెందిన నెట్‌వర్క్‌ల్లో (వీసా/ప్లస్/మాస్టర్‌కార్డు) భాగంగా ఉన్న ఎటిఎం దేనిలోనైనా ఫోరెక్స్‌ప్లస్ కార్డు ఆమోదించబడుతుంది. ఇలాంటి సర్వీసులతో సహా ఇతర సంస్థలతో కార్డుహోల్డర్‌కి ఉన్న ఏవైనా డీలింగ్స్‌కి బ్యాంక్ బాధ్యత వహించదు. వీసా/ప్లస్/మాస్టర్‌కార్డు ఎటిఎం నెట్‌వర్క్ ఎస్టాబ్లిష్‌మెంట్ గురించి కార్డుహోల్డర్‌కి ఏవైనా ఫిర్యాదులు ఉంటే, వీటిని కార్డుహోల్డర్ పరిష్కరించాలి మరియు ఇలా చేయడంలో విఫలంకావడం బ్యాంకు పట్ల అతనికి ఉన్న ఏవైనా బాధ్యతల నుంచి విముక్తి కల్పించదు. అయితే, కార్డుహోల్డర్ ఈ ఫిర్యాదును వెంటనే బ్యాంకుకు తెలియజేయాలి.

65. సదుపాయాలకు వేరే సర్వీసు చార్జీ ఉంటాయి, వీటిని ఎప్పటికప్పుడు బ్యాంక్ ప్రకటిస్తుంది, ఇలాంటి చార్జీలను కార్డుపై లభించే బ్యాలెన్స్‌ల నుంచి బ్యాంకు డిడక్ట్ చేయవచ్చు. ఇలాంటి సర్వీసు చార్జీలను డిడక్ట్ చేయడానికి కార్డుకు తగినన్ని ఫండ్స్ లేని పరిస్థితిలో, ఇలాంటి లావాదేవీలను నిరాకరించే హక్కు బ్యాంకుకు ఉంది మరియు బ్యాంకు తీసుకున్న నిర్ణయానికి కార్డుహోల్డర్ కట్టుబడాలి. లావాదేవీలను నిరాకరించడం వల్ల ఉత్పన్నమయ్యే ఏవైనా పర్యవసానాలకు బ్యాంకు బాధ్యురాలు కాదు. బ్యాంకు అందించిన సర్వీసుల ఫలితంగా ఉత్పన్నమైన, అన్ని అవుట్‌స్టాండింగ్ బకాయిల మేరకు, కార్డులో లేదా ఏదైనా కరెన్సీ వాలెట్‌లో ఉన్న బ్యాలెన్స్‌లన్నిటి యొక్క ప్రస్తుత లేదా భవిష్యత్తు విలువ, ఏదైనా ఇతర లీన్ లేదా చార్జ్‌తో నిమిత్తం లేకుండా, బ్యాంకుకు సెటాఫ్ మరియు లీన్‌కి హక్కు ఉంది.

66. ఎటిఎం/పిఒఎస్ మెషీన్/పేమెంట్ గేట్‌వే/ఆన్‌లైన్ పోర్టల్ లేదా కార్డు తాత్కాలికంగా పనిచేయకపోవడం వల్ల, ఫండ్స్ తగినన్ని లేకపోవడం వల్ల, తన నియంత్రణలో లేని ఏదైనా వివాదం లేదా ఇతర పరిస్థితుల కారణంగా (ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా) ఏదైనా సర్వీసు ఇవ్వడంలో విఫలమైతే లేదా ఏదైనా బాధ్యతను నిర్వహించలేకపోతే హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకును బాధ్యునిగా చేయకూడదు.

67. కార్డుహోల్డర్ కలిగివున్న ఫండ్స్‌కి మించి డెబిట్‌లు ఉంటే, బ్యాంకులో ఉన్న అకౌంట్‌లను డెబిట్ చేయడానికి బ్యాంకును కార్డుహోల్డర్ అనుమతిస్తే మరియుఉలేదా ఇలా అదనంగా ఉపయోగించుకున్న ఫండ్స్‌ని తిరిగొచ్చిన తరువాత బ్యాంకుకు రీయింబర్స్ చేస్తే, అతనికి బ్యాంకులో ఆపరేషన్‌లో ఉన్న అకౌంట్ ఏదీ లేకపోతే.

68. కార్డు మరియు సంబంధిత పిన్ ఏ విధంగానైనా కోల్పోవడానికి/జారీచేయడానికి సంబంధించి లేదా వీటి నుంచి ఉత్పన్నమయ్యే ఏదైనా పర్యవసానాలకు లేదా పరోక్ష నష్టానికి బ్యాంక్ ఏ విధంగా బాధ్యత వహించదు.

69. కార్డు జారీచేయబడిన దేశంలో కాకుండా మరొక దేశంలో ఎటిఎం సర్వీసుల లభ్యత సదరు దేశంలో అమలులో ఉన్న స్థానిక నిబంధనల ప్రకారం ఉంటుంది. నోటీసు ఇవ్వకుండా ఈ సర్వీసులను ఉపసంహరిస్తే బ్యాంకు బాధ్యత వహించదు.

70. కొన్ని అంతర్జాతీయ ఎటిఎంలు ఉపసంహరణలపై అదనపు ఫీజు విధించవచ్చు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ విధించే ఎటిఎం ఉపసంహరణ ఫీజుకు మించి ఈ ఫీజు ఉంటుంది. విదేశీ బ్యాంకుపై ఆధారపడి ఈ ఫీజు భిన్న పరిభాషలో కనిపించవచ్చు, ఉదా: ఎటిఎం యాక్సెస్ ఫీజు, ఎటిఎం యాజమాన్య ఫీజు.

71. ఇలాంటి ఫీజు దేనికీ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ బాధ్యత వహించదు మరియు కార్డును ఉపయోగించడానికి సంబంధించి ఇవి విధించబడితే వీటిని రిఫండ్ చేయలేదు.

ఎలర్ట్‌లు

72. కార్డును ఉపయోగించడానికి/అట్టిపెట్టుకోవడానికి సంబంధించి కార్డుహోల్డర్‌లకు ఎప్పటికప్పుడు, ఈ-మెయిల్ మరియు/లేదా ఎస్ఎంఎస్ పద్ధతులతో సహా తాను ఉపయుక్తమని భావించిన ఏ పద్ధతులనైనా ఉపయోగించి ఎలర్ట్‌లు పంపడాన్ని బ్యాంక్ ఎంచుకోవచ్చు. ఇలాంటి ఎలర్ట్‌లు పంపేందుకు, దరఖాస్తు ఫారంలో లేదా ఆ తరువాత రాతపూర్వకంగా కార్డుహోల్డర్ ఇచ్చిన సమాచారం దేనిపైనా ఆధారపడటానికి బ్యాంకుకు హక్కు ఉంది. తాను ఉపయుక్తమని భావించిసే సమయంలోనైనా ఇలాంటి ఎలర్ట్‌ల సదుపాయాన్ని బ్యాంక్ మార్చవచ్చు లేదా ఉపసంహరించుకోవచ్చు.

73. మీ ఈ-మెయిల్ ఐడి మరియు/లేదా మీ మొబైల్ నంబరులో ఏదైనా మార్పు ఉంటే, ప్రీపెయిడ్ కార్డు నెట్‌బ్యాంకింగ్ ద్వారా లేదా ఇలాంటి మార్పుల గురించి రాతపూర్వకంగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ బ్రాంచిలకు అభ్యర్థన ఇవ్వడం ద్వారా బ్యాంకు రికార్డుల్లో మీరు దీనిని అప్‌డేట్ చేయవలసి ఉంటుంది. ఒకవేళ మీ వైపు నుంచి లేదా సంబంధిత టెలికామ్ ఆపరేటర్ వద్ద ఏవైనా సాంకేతిక కారణాలతో లేదా బ్యాంక్ యొక్క సహేతుకమైన నియంత్రణలో లేని ఏదైనా కారణంతో మీరు ఇలాంటి ఎలర్ట్‌లు పొందలేకపోవడం వల్ల కలిగే ఏదైనా నష్టం, డేమేజ్ లేదా అసౌకర్యానికి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ బాధ్యత వహించదు.

మర్చంట్ లొకేషన్‌ని ఉపయోగించుట

74. నెట్‌వర్క్ భాగస్వాముల (వీసా/మాస్టర్‌కార్డు) లోగో ప్రదర్శించే విదేశంలోని అన్ని ఎలక్ట్రానిక్ మర్చంట్ ఎస్టాబ్లిష్‌మెంట్స్‌లో ఫోరెక్స్‌ప్లస్ కార్డు ఆమోదించబడుతుంది.

75. కార్డు ఎలక్ట్రానిక్‌గా ఉపయోగించేందుకు మాత్రమే ఉద్దేశించేందుకు మరియు ఇడిసి టెర్మినల్ ఉన్న, లేదా ఆమోదయోగ్యమైన పేమెంట్ గేట్‌వే ద్వారా ఆన్‌లైన్ చెల్లింపులు చేసేందుకు కార్డును హానర్ చేస్తున్న మర్చంట్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ ఉన్న చోట మాత్రమే ఆమోదించబడుతుంది. మర్చంట్ ఎస్టాబ్లిష్‌మెంట్స్‌లో ఇన్‌స్టాల్ చేసిన ఇడిసి టెర్మినల్స్‌లో కార్డుహోల్డర్ యొక్క సంతకం/ఏటిఎం పిన్ సహాయంతో కార్డు ఆమోదించబడుతుంది/ఆపరేట్ చేయబడుతుంది. కార్డును ఎలాక్ట్రినిక్ ఉపయోగానికి కాకుండా ఇతరత్రా ఏదైనా ఉపయోగించడానికి అనధికారికంగా పరిగణించబడుతుంది మరియు ఇలాంటి లావాదేవీలకు కార్డుహోల్డర్ పూర్తిగా బాధ్యులవుతారు. ఈ పేరాగ్రాఫ్ 4లోని ఉద్దేశాలకు, “ఎలక్ట్రానిక్ ఉపయోగం” ఆన్‌లైన్ పద్ధతిలో మర్చంట్ ప్రాసెస్ చేసిన లావాదేవీలుగా పరిగణించబడుతుంది మరియు ఇడిసి టెర్మినల్ నుంచి చార్జ్ స్లిప్/లావాదేవీ స్లిప్ ఎలక్ట్రానిక్‌గా ముద్రించబడిన చోట, లేదా పేమెంట్ గేట్‌వే ద్వారా ఆన్‌లైన్‌లో చేసిన చెల్లింపులు బ్యాంకుకు ఆమోదయోగ్యమైనవి.

76. ఇడిసి టెర్మినల్ కనుక సేల్స్ స్లిప్‌ని జెనరేట్ చేస్తే లావాదేవీలు అధీకృతమైనవి మరియు సంపూర్ణమైనవి అని భావించబడతాయి. వెంటనే కార్డులో లభించే బ్యాలెన్స్ నుంచి లావాదేవీ సొమ్ము డెబిట్ చేయబడుతుంది. ప్రతి కొనుగోలుకు మర్చంట్ ఎస్టాబ్లిష్‌మెంట్‌లో ఒకసారి మాత్రమే కార్డు ఉపయోగించేలా కార్డుహోల్డర్ చూసుకోవాలి.

కార్డును ఉపయోగించిన ప్రతిసారి సేల్స్ స్లిప్ ముద్రించబడుతుంది మరియు ఇలా ఉపయోగించిన ప్రతిసారి మర్చంట్ ఎస్టాబ్లిష్‌మెంట్‌లో కార్డును అనేక సార్లు ఉపయోగించకూడదు.

77. గూడ్స్ మరియు సర్వీసుల సరఫరాతో సహా, మర్చంట్ ఎస్టాబ్లిష్‌మెంట్‌తో కార్డుహోల్డర్‌కి ఉన్న డీలింగ్స్ వేటికీ బ్యాంకు బాధ్యత వహించదు. ఏదైనా మర్చంట్ ఎస్టాబ్లిష్‌మెంట్‌కి సంబంధించి కార్డుహోల్డర్‌కి ఏవైనా ఫిర్యాదులు ఉంటే, వివాదాన్ని కార్డుహోల్డర్ మర్చంట్ ఎస్టాబ్లిష్‌మెంట్‌తో పరిష్కరించుకోవాలి మరియు ఇలా చేయడంలో విఫలమైతే, బ్యాంకుకు ఉన్న ఏవైనా బాధ్యతల నుంచి ఉపశమనం లభించదు. అయితే, కార్డుహోల్డర్ వెంటనే ఈ ఫిర్యాదును బ్యాంకుకు తెలియజేయాలి.

78. మర్చంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ లేదా ఎటిఎం సర్వీసు అందిస్తున్న బ్యాంక్/ఎటిఎం నెట్‌వర్క్ విధించే మరియు లావాదేవీ మొత్తంతో కార్డుపై బ్యాలెన్స్‌ని డెబిట్ చేసిన సర్‌చార్జ్ దేనికీ బ్యాంకు బాధ్యత తీసుకోదు.

79. మర్చంట్ ఎస్టాబ్లిష్‌మెంట్‌లో కార్డును ఉపయోగించినప్పుడల్లా సేల్స్ స్లిప్‌పై కార్డుహోల్డర్ తప్పనిసరిగా సంతకం చేయాలి మరియు తన కాపీని అట్టిపెట్టుకోవాలి. బ్యాంకు అదనపు చార్జీతో సేల్స్ స్లిప్ కాపీలను సమర్పించవచ్చు. కార్డుహోల్డర్ స్వయంగా సంతకం చేయని, కానీ కార్డుహోల్డర్ అధీకృతం ఇచ్చినట్లుగా నిరూపించగలిగిన సేల్స్ స్లిప్‌కి, కార్డుహోల్డర్ కట్టుబడాలి.

80. చెల్లింపు కోసం మర్చంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ నుంచి బ్యాంకుకు అందిన ఏదైనా చార్జీ లేదా ఇతర చెల్లింపు అభ్యర్థన, ఇలాంటి అభ్యర్థనపై రికార్డు చేయబడిన చార్జీని మరియు ఆ చార్జీ లేదా ఇతర అభ్యర్థనలో ప్రస్తావించబడిన కార్డుహోల్డర్ కార్డు ఉపయోగించి మర్చంట్ ఎస్టాబ్లిష్‌మెంట్‌లో సరిగ్గా చెల్లించినట్లుగా స్పష్టమైన రుజువు అవుతుంది, ఒకవేళ కార్డు పోగొట్టుకుంటే, దొంగిలించబడితే లేదా మోసపూరితంగా దుర్వినియోగం చేయబడితే, రుజువు చేసుకునే భారం కార్డుహోల్డర్‌పై ఉంటుంది.

81. ఎర్రర్ వల్ల లేదా మర్చండైజ్ తిరిగి రావడం వల్ల పూర్తయిన లావాదేవీని మర్చంట్ రద్దుచేయాలనుకుంటే, పూర్వ సేల్స్ రసీదును మర్చంట్ తప్పకుండా రద్దుచేయాలి మరియు క్యాన్సిల్‌చేసిన రసీదు కాపీని తన వద్ద తప్పనిసరిగా ఉంచుకోవాలి. ఇలాంటి లావాదేవీ వల్ల డెబిట్‌ల రివర్స్/రిఫండ్స్ మాన్యువల్‌గా ప్రాసెస్ చేయబడతాయి మరియు అడిగితే, రద్దుచేయబడిన సేల్స్ స్లిప్‌ని సమర్పించాలి.

82. ఏదైనా మర్చంట్/డివైస్ ఎర్రర్ వల్ల చేసిన అన్ని రిఫండ్‌లు మరియు సర్దుబాటు లేదా కమ్యూనికేషన్ లింక్ మాన్యువల్‌గా ప్రాసెస్ చేయబడుతుంది మరియు తగు విధంగా నిర్ధారణ చేసుకున్న తరువాత మరియు వర్తించినట్లుగా నెట్‌వర్క్ భాగస్వాముల (వీసా/మాస్టర్‌కార్డు) నియమ నిబంధనల ప్రకారం, మరియు బ్యాంక్ నిర్ణయించిన కరెన్సీలో కార్డుకు సొమ్ము క్రెడిట్ చేయబడుతుంది. ఈ సమయంలో అందిన డెబిట్ ఏదైనా హానర్ చేయబడుతుందని కార్డుహోల్డర్ అంగీకరించారు, ఈ రిఫండ్‌లో పరిగణించకుండా అకౌంట్‌లో లభించే బ్యాలెన్స్‌పై ఆధారపడి మాత్రమే చేయబడుతుంది. చెల్లింపు సూచనలను డిజానర్ చేసే ఇలాంటి చర్యల నుంచి కూడా కార్డుహోల్డర్‌కి బ్యాంకు ఇండెమ్నిఫై చేస్తుంది.

83. హోటళ్ళలో చెక్-ఇన్ సమయంలో (ప్రీ-ఆథరైజేషన్ లావాదేవీలు) మరియు కొనుగోలు లావాదేవీ లేదా సర్వీసును పూర్తిచేయడానికి ముందు చెల్లింపు ఏర్పాటు చేసిన ఇతర లొకేషన్‌లలో కూడా కార్డును ఉపయోగించకూడదు.

84. కార్డును ఏదైనా మెయిల్ ఆర్డర్/ఫోన్ ఆర్డర్‌కి/ఇంటర్నెట్‌లో కొనుగోలుకు ఉపయోగించకూడదు మరియు ఇలా ఉపయోగించడం ఏదైనా అనధికారికంగా పరిగణించబడుతుంది మరియు కార్డుహోల్డర్ పూర్తిగా బాధ్యులు. కార్డుహోల్డర్ యొక్క బాధ్యతతో నిమిత్తం లేకుండా, ఇలాంటి లావాదేవీని తిరస్కరించే హక్కు బ్యాంకుకు ఉంది.

85. గూడ్స్ మరియు సర్వీసుల నాణ్యత: మర్చండైజ్, వారంటీ లేదా కార్డుహోల్డర్ పెట్టిన ఆర్డరు నుంచి సరుకులు డెలివరి అవ్వడంలో జాప్యం, డెలివరి కాకపోవడం, అందకపోవడం లేదా లోపభూయిష్టమైన సరుకులు అందడంతో సహా, మర్చంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ కార్డుహోల్డర్ పొందిన లేదా కొన్న సర్వీసులకు బ్యాంకు ఏ విధంగానూ బాధ్యురాలు కాదు. కార్డు సదుపాయం అనేది సరుకులు కొనడానికి లేదా సర్వీసులు పొందడానికి కార్డుహోల్డర్‌కి ఇవ్వబడే సదుపాయం అని మరియు సరుకులు లేదా సర్వీసుల నాణ్యత, డెలివరీ లేదా ఇతర వాటి గురించి బ్యాంకు వారంటీ ఇవ్వడం లేదని లేదా రిప్రజెంటేషన్ చేయడం లేదని స్పష్టంగా అర్థంచేసుకోవాలి మరియు వివాదం దేనిసైనా కార్డుహోల్డర్ మర్చంట్ ఎస్టాబ్లిష్‌మెంట్‌తో పరిష్కరించుకోవాలి.

86. సరుకుల/వస్తువుల కొనుగోలు మరియు త తరువాత రద్దు కోసం క్రెడిట్ రెండు వేర్వేరు లావాదేవీలుగా పరిగణించబడతాయి. రిఫండ్ ఏదైనా ఉంటే, దీనిని పొందడానికి మీకు హక్కు ఉంటే, మర్చంట్ నుంచి అందినప్పుడు మీ అకౌంట్‌కి క్రెడిట్ చేయబడుతుంది (రద్దు ఛార్జీలు తీసివేయగా మిగతా మొత్తం). రిఫండ్ చేసిన తేదీ నుంచి 30 రోజుల లోపు క్రెడిట్ కనుక మీ అకౌంట్‌కి పోస్టు చేయకపోతే, మర్చంట్ నుంచి క్రెడిట్ నోట్/వాయిడ్ స్లిప్ కాపీతో, మర్చంట్ నుంచి ఆథరైజేషన్ రద్దు లేఖ, ఈ క్రింది వివరాలు తెలియజేస్తూ (కార్డు నంబరు, లావాదేవీ తేదీ, లావాదేవీ సొమ్ము మరియు విడుదల చేయవలసిన అవసరం ఉన్న అధీకృతం కోడ్ మరియు లేఖపై స్టాంపుతో మర్చంట్ సంతకం చేయాలి) మర్చంట్ యొక్క లెటర్‌హెడ్‌పై మర్చంట్ నుంచి లేఖతో మీరు తప్పకుండా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుకు తెలియజేయాలి. ఏ కారణంతోనైనా ఈ విషయంలో కలిగిన ఏదైనా జాప్యానికి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ బాధ్యత వహించదు/తీసుకోదు.

కార్డు ఉపయోగించుట

87. కార్డును ఉపయోగించి కొన్న సరుకులు లేదా సర్వీసుల విలు, నగదు, ఫీజు, ఛార్జీలు మరియు చెల్లింపులకు ("లావాదేవీ") ఇక్కడ పైన ఇచ్చిన విధంగా, కార్డుపై బ్యాలెన్స్‌లను బ్యాంక్ డటెబిట్ చేస్తుంది. లావాదేవీలన్నిటినీ కార్డు స్టేట్‌మెంట్‌లో ఇవ్వడం జరుగుతుంది. ఇలాంటి స్టేట్‌మెంట్‌లను కార్డుహోల్డర్‌కి, లావాదేవీకి కార్డును ఉపయోగించిన నెల చివరలో భౌతిక స్టేట్‌మెంట్ ద్వారా రిజిస్టర్డు పోస్టల్ చిరునామాకు లేదా కార్డుహోల్డర్ యొక్క రిజిస్టర్డు ఈమెయిల్ చిరునామాలో ఈ-మెయిల్ ద్వారా పంపడం జరుగుతుంది. ఇంకా, గత 6 నెలల లావాదేవీలతో కూడిన స్టేట్‌మెంట్‌లు కూడా ప్రీపెయిడ్‌కార్డు నెట్‌బ్యాంకింగ్ సదుపాయం ద్వారా కార్డుహోల్డర్‌కి అందుబాటులో ఉంచబడతాయి.

లావాదేవీకి సంబంధించిన సొమ్మును లావాదేవీ జరిపిన రోజున ("లావాదేవీ ఆథరైజేషన్") కార్డు బ్యాలెన్స్ నుంచి డెబిట్ చేయబడుతుంది, సంబంధిత మర్చంట్/ఎక్వయిరింగ్ బ్యాంక్ సెటిల్ చేసేందుకు క్లెయిమ్ చేయనంత వరకు స్టేట్‌మెంట్‌లో "పెండింగ్"గా ప్రతిబింబిస్తుంది, ఈ వ్యవధిని లావాదేవీని ప్రారంభించిన తేదీ నుంచి 15 రోజుల వరకు పొడిగించవచ్చు. లావాదేవీని పరిష్కరించిన తేదీన, కరెస్పాండింగ్ క్రెడిట్ ఎంట్రీ రూపంలో పూర్వ డెబిట్ ఎంట్రీ రివర్స్ చేయబడుతుంది మరియు సదరు లావాదేవీకి తాజా డెబిట్ ఎంట్రీని స్టేట్‌మెంట్‌లో ఇవ్వడం జరుగుతుంది. లావాదేవీ పరిష్కార తేదీన లావాదేవీ "పరిష్కరించబడింది"గా ప్రతిబింబిస్తుంది.

లావాదేవీ అధీకృతం తేదీన మరియు లావాదేవీ పరిష్కారం తేదీన కార్డుపై డెబిట్ చేసిన మొత్తాలు కరెన్సీకి మారకం రేటులో మార్పు లేదా హెచ్చుతగ్గుల వల్ల లేదా మర్చంట్/ఎక్వయిరింగ్ బ్యాంక్ విధించిన ఏదైనా జరిమానా లేదా యాడ్-ఆన్ చార్జీల వల్ల లేదా లావాదేవీ ఆథరైజేషన్ తేదీన అకౌంట్ చేయని ఏవైనా అదనపు ఖర్చు/చార్జీ వల్ల మారిపోవచ్చు. లావాదేవీ పరిష్కారం తేదీన డెబిట్ చేసిన సొమ్ము కార్డుపై డెబిట్ చేసిన తుది మొత్తము అయివుండాలి మరియు లావాదేవీ పరిష్కార తేదీన కార్డుకు విధించబడిన ఏదైనా నష్టం/అధిక లెవీని భరించడానికి కస్టమర్ అంగీకరించారు.

తన కార్డుకు సంబంధించిన లావాదేవీల యొక్క బ్యాంకు రికార్డు ప్రామాణికమైనదని మరియు నిశ్చితమైనదని కార్డుహోల్డర్ అంగీకరించారు.

88. మర్చంట్ ఎస్టాబ్లిష్‌మెంట్స్‌లో ఎటిఎం/ఇడిసి టెర్మినల్స్ జెనరేట్ చేసిన లావాదేవీల రికార్డును తనతో అట్టిపెట్టుకోవలసిందిగా కార్డుహోల్డర్‌కి సలహా ఇవ్వడమైనది.

89. ఫోరెక్స్‌ప్లస్ కార్డును ఎక్కువగా ఉపయోగించే, దీనివల్ల కార్డుహోల్డర్ తరఫున బ్యాంక్ చెల్లించే మరియు కార్డు నెగెటివ్ బ్యాలెన్స్‌లోకి పోయే పరిస్థితులు ఉంటాయని కార్డుహోల్డర్ అంగీకరించారు మరియు అర్థంచేసుకున్నారు. కార్డుహోల్డర్ ఉపయోగించుకున్న గూడ్స్/సర్వీసులకు బ్యాంకు ఈ నెగెటివ్ బ్యాలెన్స్ మొత్తాన్ని చెల్లించింది కాబట్టి, దానిని బ్యాంకుకు చెల్లించవలసిన బాధ్యత తనపై ఉందని కార్డుహోల్డర్ అంగీకరించారు మరియు అర్థంచేసుకున్నారు. కార్డుహోల్డర్ నుంచి ముందుగా ధృవీకరణ తీసుకోకుండానే తన వద్ద ఉన్న కార్డుహోల్డర్ అకౌంట్‌ని డెబిట్ చేయడం ద్వారా నెగెటివ్ కార్డు బ్యాలెన్స్‌ని క్రమబద్ధం చేసే హక్కు బ్యాంకుకు ఉందని కూడా కార్డుహోల్డర్ అంగీకరిస్తున్నారు.

90. కార్డుపై తగినన్ని ఫండ్స్ లభిస్తే తప్ప కార్డు ఉపయోగించి కొనుగోలు/ఉపసంహారణ చేయడానికి ప్రయత్నించకూడదని కార్డుహోల్డర్ అంగీకరించారు. తగినంత కార్డు బ్యాలెన్స్‌ని ఉంచవలసిన బాధ్యత పూర్తిగా కార్డుహోల్డర్‌పై ఉంటుంది.

91. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ప్రీపెయిడ్ కార్డు మరియు డెబిట్ కార్డు ఉపయోగించి "భారతదేశం వెలుపల బ్యాంక్‌లో అకౌంట్ తెరవడం, పెట్టుబడి, సంస్థను నెలకొల్పుట మరియు స్థిరాస్తి కొనుట" లాంటి భారతదేశం వెలుపల క్యాపిటల్ అకౌంట్ లావాదేవీలు అనుమతించబడవు."

92. ఫోరెక్స్‌ప్లస్ కార్డులను ఇంటర్నెట్‌లో లేదా లాటరీ టిక్కెట్‌లు, వర్చువల్ కరెన్సీలు, జూదం, నిషేధించబడిన లేదా నిషిద్ధ మ్యాగజైన్‌లు లాంటి నిషిద్ధ వస్తువులు కొనడానికి, స్వీప్‌స్టేక్స్‌లో పాల్గొనడానికి, కాల్‌బ్యాక్ సర్వీసులకు చెల్లించడానికి, విదేశీ ఫోరెక్స్ ట్రేడింగ్, విదేశీ ఎక్స్చేంజ్‌లకు/విదేశీ కౌంటర్‌పార్టీలకు మార్జిన్ కాల్స్ కోసం లేదా దేశీయ/విదేశీ మార్కెట్‌లలో విదేశీ మారకద్రవ్యంలో ట్రేడింగ్ తదితర వాటికి ఉపయోగించకూడదు.

డైనమిక్ కరెన్సీ కన్వర్షన్(డిసిసి) సదుపాయం

93. డిసిసి అంటే డైనమిక్ కరెన్సీ కన్వర్షన్ మరియు ఎంసిసి అంటే మల్టిపుల్ కరెన్సీ కన్వర్షన్ అని అర్థం.

94. ఎటిఎం/పిఒఎస్‌లోని డిసిసి/ఎంసిసి కార్డుహోల్డర్‌కి అతను కోరుకున్న కరెన్సీలో లావాదేవీ నిర్వహించే ఆప్షన్ ఇస్తుంది. లావాదేవీ సమయంలో ఎంచుకున్న కరెన్సీలో ఖచ్చితమైన లావాదేవీ విలువను కార్డుహోల్డర్ తెలుసుకునేందుకు కూడా ఇది సహాయపడుతుంది.

95. చెల్లింపులు చేసేందుకు ఫోరెక్స్‌ప్లస్ కార్డును ఉపయోగించేటప్పుడు డిసిసి/ఎంసిసిని ఎంచుకోవలసిందిగా ఫోరెక్స్‌ప్లస్ కార్డుహోల్డర్‌కి సలహా **ఇవ్వడం లేదు**, ఎందుకంటే లావాదేవీకి రెండుసార్లు క్రాస్ కరెన్సీ కన్వర్షన్ చార్జీ పడుతుంది.

96. డిసిసిలో మొదటి దఫా కన్వర్షన్ అయితే, అంటే స్థానిక కరెన్సీ నుంచి కార్డుహోల్డర్ కోరుకున్న కరెన్సీకి మార్పిడి, ఎక్స్‌చేంజ్ రేటును వీసా/ప్లస్/మాస్టర్‌కార్డు నిర్ణయిస్తుంది మరియు లావాదేవీ సమయంలో కార్డుహోల్డర్‌కి తెలియజేస్తుంది. **ఎక్స్‌చేంజ్ రేటును నిర్ణయించడంలో బ్యాంకుకు పాత్ర ఏమీ ఉండదు.**
97. డిసిసిలో రెండవ దఫా మార్పిడి అయితే, అంటే కార్డుహోల్డర్ కోరుకున్న కరెన్సీ నుంచి ఫోరెక్స్‌ప్లస్ కార్డుపై లభించే కరెన్సీకి మార్పిడికి, క్రాస్ కరెన్సీ లావాదేవీ చార్జీలు కూడా వర్తిస్తాయి, ఇవి కార్డుహోల్డర్‌కి డెబిట్ చేయబడతాయి.

రెసిడెంట్స్

98. వర్తించే విదేశీ మారకద్రవ్యం నియంత్రణ నిబంధనల ప్రకారం ఉద్దేశాల కోసం కార్డు ఉపయోగించడం అనుమతించబడుతుంది.
99. ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం, విదేశీ సందర్శనల్లో కార్డును ఉపయోగించి వినియోగించుకున్న మొత్తం కనుక కార్డుహోల్డర్ యొక్క విదేశీ మారకద్రవ్య హక్కులను మించిపోతే, ఉపయోగించుకున్న విదేశీ మారకద్రవ్యానికి కార్డుహోల్డర్ డాక్యుమెంటరీ సాక్ష్యాధారాలు ఇవ్వాలి. ఈ విషయంలో సంపూర్ణ వివరాలు ఇచ్చి, సంబంధిత అధికారులు ఎవ్వరికైనా విషయాన్ని రిపోర్టు చేసే అధికారం బ్యాంకుకు ఉంది.
100. వర్తించే చట్టాల ప్రకారం, ప్రతి విదేశీ కరెన్సీ లావాదేవీకి, కార్డుహోల్డర్ తప్పనిసరిగా సంపూర్ణంగా పూర్తిచేసిన మరియు సంతకం చేసిన ఎ2 ఫారం సమర్పించాలి. (శాంపిల్ కోసం ఇక్కడ క్లిక్ చేయండి). ఎల్‌ఆర్‌ఎస్ క్రింద రెమిటెన్స్‌లు చేయడానికి కార్డుహోల్డర్ తన శాశ్వత అకౌంట్ నంబరు (పాన్) ఇవ్వడం తప్పనిసరి.
101. ఒకవేళ కార్డుహోల్డర్‌ని సంప్రదించలేకపోతే లేదా ఆర్‌బిఐ తెలియజేసిన రిపోర్టింగ్ వ్యవధి లోపు దీనిని సమర్పించలేకపోతే, కార్డుహోల్డర్ తరఫున ఫారెన్ ఎక్స్‌చేంజ్ (ఎ2 ఫారం) కొనవలసిందిగా అభ్యర్థనను నింపి సమర్పించడానికి బ్యాంకుకు కార్డుహోల్డర్ అధీకృతం ఇవ్వాలి మరియు నష్టపూర్తి చేయాలి.

లోడింగ్ సొమ్ముకు మించి ఫండ్స్ అందుట

102. లోడింగ్ సొమ్ముకు మించి కార్డుహోల్డర్‌కి ఫండ్స్ అందితే, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ తెలియజేసిన విధంగా ఇలాంటి నియమ నిబంధననలపై ఫండ్స్‌ని వెంటనే హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుకు చెల్లించడానికి కార్డుహోల్డర్ అంగీకరిస్తున్నారు. ఏ కారణంతోనైనా (ఎటిఎం, పిఒఎస్ లేదా ఇతర పరికరం, లేదా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ సిస్టమ్ పనిచేయకపోవడంతో సహా) కార్డుహోల్డర్ కోరిన లోడింగ్ మొత్తం కంటే ఎక్కువ సొమ్ము కార్డుహోల్డర్‌కి అందినట్లుగా నమ్మడానికి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు కారణాలు ఉంటే, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఈ విషయం కార్డుహోల్డర్‌కి తెలియజేస్తుంది మరియు లోడింగ్ సొమ్ము నుంచి కార్డుహోల్డర్ అమితంగా పొందిన ఫండ్స్‌ని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ తెలియజేసిన నియమ నిబంధనల ప్రకారం డిడక్ట్ చేయబడతాయి. ఇలా అమితంగా పొందిన ఫండ్స్‌ని తన వద్ద లేదా తన గ్రూప్ కంపెనీల్లో దేనిలోనైనా కార్డుహోల్డర్‌కి ఉన్న ఏదైనా అకౌంట్ నుంచి రికవర్ చేసే హక్కు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌కి ఉంది, ఇలాంటి అకౌంట్ ఉమ్మడి అకౌంట్ అయినా లేదా ఏకైక అకౌంట్ అయినా లేదా ఇతరది అయినా, మరియు ఇలాంటి అమితంగా పొందిన ఫండ్స్‌ని వెంటనే చెల్లించవలసిందిగా కార్డుహోల్డర్‌ని కోరిన వెంటనే హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ తెలియజేసిన నియమ నిబంధనల ప్రకారం చెల్లించవలసి ఉంటుంది. లోడింగ్ సొమ్మును ఎక్కువగా పొందిన ఫండ్స్‌ని/అవుట్‌స్టాండింగ్ బకాయిలను పరిష్కరించవలసిందిగా డిమాండు లేదా క్లెయిమ్‌ని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లేదా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ తరఫున పనిచేస్తున్న ఎవరైనా చేస్తే, కార్డుపై చెల్లించవలసివున్న సొమ్ము మొత్తాన్ని మరియు లోడింగ్ మొత్తానికి మించి

పొందిన సొమ్ము మొత్తాన్ని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌కి బేషరతుగా కార్డుహోల్డర్ చెల్లించాలి. ఈ నియమ నిబంధనల్లోని ఏదీ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ యొక్క లీన్, సెటాఫ్, బదిలీ మరియు డబ్బు అప్లికేషన్‌ని చట్టం లేదా ఏదైనా ఇతర ఒప్పందం అనుసారం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ మరియు కార్డుహోల్డర్ మధ్య ఉన్న బంధాన్ని ప్రభావితం చేయదు.

కార్డుహోల్డర్ ఫిర్యాదు పరిష్కారం

103. కార్డు లేదా స్టేట్‌మెంట్స్‌కి సంబంధించి ఏవైనా ప్రశ్నలు లేదా ఫిర్యాదులు ఉంటే, కార్డుహోల్డర్ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ కస్టమర్ కేర్‌కి టోల్ ఫ్రీ నంబరుకు **(టోల్ ఫ్రీ నంబరు చేర్చండి)** కాల్ చేయవచ్చు. ప్రత్యామ్నాయంగా, కార్డుహోల్డర్ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌కి **(ఇక్కడ ఈ-మెయిల్ చిరునామా చేర్చండి)** కి ఈ-మెయిల్ చేయవచ్చు. ఫిర్యాదు లేదా ప్రశ్నపై తగు విధంగా స్పందించేందుకు మరియు పరిశోధించేందుకు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌కి వీలు కల్పించేందుకు కార్డుహోల్డర్ తగినన్ని మరియు కరెక్టు వివరాలను రాతపూర్వకంగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌కి ఇవ్వాలి. తాజా కస్టమర్ కేర్ నంబరు కోసం, కార్డుహోల్డర్ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ యొక్క వెబ్‌సైట్‌ని చూడవచ్చు.

104. ఇలాంటి కరెస్పాండెన్స్‌లో ఈ క్రింది సమాచారం ఇవ్వబడుతుంది:
    a) కార్డుహోల్డర్ పేరు, చిరునామా మరియు కార్డు నంబరు
    b) లావాదేవీ మరియు/లేదా ఫిర్యాదు యొక్క సవివరమైన విశదీకరణ (లావాదేవీ తేదీ మరియు ఎటిఎం/మర్చంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ లొకేషన్‌తో సహా) మరియు లావాదేవీని కార్డుహోల్డర్ వివాదాస్పదం చేయడానికి లేదా ప్రశ్న లేదా ఫిర్యాదు లేవనెత్తడానికి ఆధారం లేదా కారణం యొక్క సవివరమైన విశదీకరణ; మరియు
    c) లావాదేవీ సొమ్ము

105. విషయాన్ని పరిశోధించేందుకు లేదా పరిష్కరించేందుకు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుకు మరింత సమాచారం/డాక్యుమెంట్ ఏదైనా అవసరమైతే, దీనిని ఇవ్వడానికి కార్డుహోల్డర్ ఇందుమూలంగా అంగీకరించారు.

106. కార్డుహోల్డర్‌కి సంతృప్తి కలిగే విచారణ జరగని చోట, తన పరిశోధన ఫలితాలను మరియు/లేదా పరిష్కార విధానాన్ని, ఏదైనా ఉంటే, ఫిర్యాదుదారుకు రాతపూర్వకంగా లేదా ఇతరత్రా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ తెలియజేయవచ్చు.

107. ఫిర్యాదు దాఖలు చేసిన తేదీ నుంచి 30 రోజుల లోపు బ్యాంకు నుంచి సంతృప్తికరమైన స్పందన కార్డుహోల్డర్‌కి అందకపోతే, రిజర్వు బ్యాంక్- ఇంటిగ్రేటెడ్ ఒంబుడ్స్‌మన్ స్కీమ్ (ఆర్‌బి-ఐఒఎస్), 2021 క్రింద, వీటిని రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా జారీచేసిన ఏదైనా కరెస్పాండింగ్, రెగ్యులేషన్‌లు, ఆదేశాలు మరియు మార్గదర్శకాలతో కలిపి చదవాలి, బ్యాంకింగ్ ఒంబుడ్స్‌మన్‌కి కార్డుహోల్డర్ ఫిర్యాదు దాఖలు చేయవచ్చు.

108. తగిన వినియోగదారుల ఫోరమ్ ముందు లేదా నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్‌ని సంప్రదించడం ద్వారా కూడా కార్డుహోల్డర్‌లు తమ ఫిర్యాదులు దాఖలు చేయవచ్చు. దీని గురించి మరిన్ని వివరాలను consumerhelpline.gov.inలో పొందవచ్చు.

వివాదాలు

109. కార్డుహోల్డర్‌కి అప్పు అయిన మేరకు కార్డుహోల్డర్‌కి మరియు బ్యాంకుకు మధ్య ఉన్నట్లుగా కార్డు నంబరు నోట్ చేసివుండటంతో పాటు కార్డుహోల్డర్ సంతకం ఉన్న అమ్మకాల స్లిప్ విస్పష్టమైన సాక్ష్యాధారం అవుతుంది మరియు

కార్డుహోల్డర్ కొన్న/కొనబోయే సరుకులను అందుకోవలసి ఉండటం లేదా పొందిన/లేదా పొందే సర్వీసును కార్డుహోల్డర్ అందుకోవడం బ్యాంకుకు అక్కర్లేదు.

110. స్టేట్‌మెంట్‌లో సూచించిన వర్తించే చార్జీతో పాటు బాధిత కార్డుహోల్డర్ యొక్క డిస్‌అగ్రిమెంట్‌ని, ఇది అందిన తేదీ నుంచి తొంబై రోజుల లోపు పరిష్కరించేందుకు బ్యాంకు చట్టబద్ధ మరియు సహేతుకమైన ప్రయత్నాలు చేస్తుంది. ఇలాంటి ప్రయత్నం తరువాత, సూచించిన చార్జీ కరెక్టు అని బ్యాంక్ నిర్ధారిస్తే, అమ్మకాల స్లిప్ లేదా చెల్లింపు రిక్విజిషన్ కాపీతో సహా వివరాలతో పాటు దీనిని కార్డుహోల్డర్‌కు తెలియజేస్తుంది.

111. కార్డును హానర్ చేయడానికి మర్చంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ ఏదైనా నిరాకరిస్తే బ్యాంకు బాధ్యత తీసుకోదు. కార్డు అకౌంట్‌పై కార్డుతో చేసిన లావాదేవీ తేదీ నుంచి లేదా ఏవైనా అనధికారిక లావాదేవీల దిశగా ఎటిఎం నగదు ఉపసంహరణకు ప్రయత్నించినప్పటి నుంచి లేదా 30 రోజుల లోపు వివాదాన్ని కార్డుహోల్డర్ బ్యాంకు దృష్టికి తీసుకురావాలి మరియు తగిన పరిశోధన చేయడం ద్వారా వివాదాస్పద లావాదేవీని పరిష్కరించే దిశగా సహేతుకమైన కృషి చేయాలి మరియు వివాదాస్పద సొమ్ముకు మర్చంట్ ఎక్వయిరింగ్ బ్యాంక్‌తో ఆ ప్రకారంగా చార్జ్‌బ్యాక్ లేవనెత్తాలి. లేవనెత్తిన వివాదాస్పద లావాదేవీకి సంబంధించి మర్చంట్ ఎక్వయిరింగ్ బ్యాంక్ నుంచి అందిన చార్జ్‌బ్యాక్‌ని పునఃసమర్పిస్తే, మర్చంట్ ఎక్వయిరింగ్ బ్యాంక్ నిర్ణయం అంతిమం మరియు వివాదాస్పద మొత్తానికి కార్డుహోల్డర్‌కి చెల్లించవలసిన బాధ్యత హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుకు ఉండదు.

కార్డు అకౌంట్‌పై చేసిన ఏదైనా అనధికారిక లావాదేవీకి సంబంధించి 30 రోజుల తరువాత కార్డుహోల్డర్ లేవనెత్తిన వివాదాలు వేటినీ బ్యాంక్ స్వీకరించదు.

112. భారతదేశంలోని చట్టాలకు అనుగుణంగా ఈ ఒప్పందం రూపకల్పన చేయబడుతుంది. వివాదాలన్నీ ముంబయి, ఇండియాలోని కోర్టుల యొక్క ప్రత్యేక అధికార పరిధికి లోబడి ఉంటాయి.

113. బకాయిల వసూళ్ళతో ముడిపడివున్న వ్యయాలన్నిటికీ, చట్టబద్ధ ఖర్చులకు (ఎవరైనా ఏజెంట్‌కి విషయాన్ని రిఫర్ చేయవలసిన అవసరం ఉంటే), లేదా వివాదాన్ని పరిష్కరించడంలో చట్టబద్ధ వనరులు ఉపయోగించుకున్న చోట, కార్డుహోల్డర్ బాధ్యులవుతారు.

బాధ్యతల నుంచి విముక్తి

114. ఫోర్‌గోయింగ్‌కి పక్షపాతం లేకుండా, ఈ క్రింది వాటి వల్ల ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా కలిగే ఏదైనా నష్టం లేదా డేమేజ్‌కి సంబంధించి దరఖాస్తుదారుకు బ్యాంక్ ఏ విధంగానూ బాధ్యత వహించదు:

a. సరఫరా చేసిన సరుకులు లేదా సర్వీసుల్లో ఏదైనా లోపం

b. కార్డును హానర్ చేయడానికి లేదా స్వీకరించడానికి ఎవరైనా వ్యక్తి తిరస్కరించడం.

c. ఏదైనా పిఒఎస్ టెర్మినల్/ఎటిఎంలు/ఇకామ్ ఏదైనా పనిచేయకపోవడం వల్ల కార్డును ఆమోదించబడకపోవడం మరియు/లేదా పిన్/ఎటిఎం మెషీన్ నగదు విడుదల చేయకపోవడానికి దారితీయడం;

d. కార్డుహోల్డర్ కాకుండా మరొక వ్యక్తి ఎవరైనా లావాదేవీ సూచనను అమలుచేయడం;

e. కంజంక్షన్‌గా ఎవరైనా వ్యక్తి చేసిన ఏదైనా చర్య లేదా కార్డు తిరిగివ్వవలసిందిగా అభ్యర్థిస్తూ ఎవరైనా వ్యక్తి చేసిన ఏదైనా స్టేట్‌మెంట్;

f. బ్యాంక్ ప్రాంగణంలో బ్యాంకు యొక్క నియుక్తులైన ఉద్యోగులు కాకుండా మరొకరు ఎవరికైనా కార్డును కార్డుహోల్డర్ అందజేయుట;

g. యాక్టివేషన్ కోడ్, ఎటిఎం పిన్ లేదా ఐపిన్‌ని మూడవ వ్యక్తి ఎవరికైనా వెల్లడించడం;

h. బ్యాంకు తన హక్కులను వినియోగించుకోవడం, గడువు ముగింపు తేదీకి ముందుగానే కార్డును సరెండర్ చేయవలసిందిగా డిమాండ్ చేయడం/చేయించడం, ఇలాంటి డిమాండ్‌ని మరియు సరెండర్‌ని మరియు/లేదా సేకరణను బ్యాంకు లేదా ఎవరైనా వ్యక్తి లేదా కంప్యూటర్ టెర్మినల్ చేసినప్పటికీ.

i. ఏదైనా కార్డును రద్దుచేసేందుకు తనకు గల హక్కును బ్యాంక్ వినియోగించుకొనుట

j. కార్డు రీపోసెషన్ వల్ల మరియు/లేదా దీనిని తిరిగివ్వవలసిందిగా చేసిన ఏదైనా అభ్యర్థన లేదా కార్డును స్వీకరించడానికి లేదా హానర్ చేయడానికి ఏదైనా మర్చంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ నిరాకరించడం వల్ల దరఖాస్తుదారు యొక్క క్రెడిట్ పరపతి మరియు పేరుప్రఖ్యాతులు దెబ్బతినడం.

k. బ్యాంక్ వెల్లడించిన ఏవైనా వివరాల్లో ఏదైనా తప్పు స్టేట్‌మెంట్, తప్పుగా సమర్పించుట, ఎర్రర్ లేదా వదిలేయుట;

l. ఎప్పటికప్పుడు ఆర్‌బిఐ జారీచేసిన మార్గదర్శకాల ప్రకారం విదేశీ మారకద్రవ్యం హక్కులను కార్డుహోల్డర్ అతిక్రమించడం, లేదా హక్కులను కార్డుహోల్డర్ అతిక్రమించినట్లుగా బ్యాంకుకు తెలిసిన కారణంగా లావాదేవీ నిరాకరించబడటం; మరియు

m. మర్చంట్ లొకేషన్/ఎటిఎంలో మరొక ఏదైనా కారణంతో లావాదేవీ నిరాకరించబడటం.

ఇన్సూరెన్స్ ప్రయోజనాలు

115. ఏదైనా ఇన్సూరెన్స్ కవర్ ఇచ్చినంత మాత్రమే బ్యాంకు ఏ విధంగానూ బాధ్యురాలు కాదని మరియు కార్డుహోల్డర్ చనిపోతే మరియు/లేదా బ్యాగేజ్‌ని, పాస్‌పోర్టును పోగొట్టుకుంటే బీమా కంపెనీ పూర్తిగా బాధ్యురాలని చేయనని మరియు ఇలాంటి బీమా రక్షణకు సంబంధించి ఉత్పన్నమయ్యే ఏ విషయానికైనా బ్యాంకును బాధ్యురాలిగా చేయనని, ఇలాంటి బీమా రక్షణలో ఏదైనా లోపం లేదా లోటు, పరిహారం రికవరి లేదా చెల్లింపు, క్లెయిమ్‌ల ప్రాసెసింగ్ లేదా పరిష్కారం తదితర వాటికి సంబంధించి అయినప్పటికీ, మరియు ఇలంటి విషయాలన్నిటినీ నేరుగా బీమా కంపెనీ దృష్టికి తీసుకెళ్ళి దానితో పరిష్కరించుకోవలసి ఉంటుందని కార్డుహోల్డర్ ప్రత్యేకంగా ధ్రువీకరిస్తున్నారు.

116. ఇలా ఇవ్వబడిన బీమా కవర్ కార్డుహోల్డర్‌కి అమలులో ఉన్న సంబంధిత బీమా పాలసీలోని నిబంధనల ప్రకారం మాత్రమే, మరియు తన బంధాన్ని మంచిగా నిర్వహిస్తూ బ్యాంకు యొక్క కార్డుహోల్డర్‌గా ఉన్నంత కాలం మాత్రమే కార్డుహోల్డర్‌కి లభిస్తుందని కార్డుహోల్డర్ ధ్రువీకరిస్తున్నారు. ఏ కారణంతోనైనా కార్డును రద్దుచేస్తే లేదా తాత్కాలికంగా లేదా శాశ్వతంగా ఉపసంహరించుకుంటే, కార్డును ఆపేసిన తేదీ నుంచి బీమా రక్షణ ఆటోమేటిక్‌గా మరియు వాస్తవం ద్వారా ఆగిపోతుంది. ఇంకా, తన కార్డు కొనసాగుతున్నప్పుడు కూడా, బ్యాంకు ఏ సమయంలోనైనా తన విచక్షణ మేరకు మరియు కార్డుహోల్డర్‌కి సహేతుకమైన నోటీసు ఇవ్వడం ద్వారా ఇలాంటి బీమా కవర్ బెనిఫిట్‌ని సస్పెండ్ చేయవచ్చు, ఉపసంహరించవచ్చు లేదా రద్దుచేయవచ్చుఅని, మరియు ఈ బెనిఫిట్‌ని కొనసాగించవలసిన బాధ్యత బ్యాంకుకు లేదని కూడా కార్డుహోల్డర్ అంగీకరిస్తున్నారు.

117. కాంప్లిమెంటరీ కార్డు బీమా కవరేజి-

కేటగిరి	సింగిల్ కరెన్సీ ఫోరెక్స్‌ప్లస్ కార్డులు	మల్టీకరెన్సీ మరియు రేగాలియా ఫోరెక్స్‌ప్లస్ కార్డులు
బీమా సొమ్ము/లయబిలిటి పరిమితి (విలువ రూ.ల్లో)		
సెక్షన్ 1- కార్డు లయబిలిటి (స్కిమ్మింగ్/నకిలీ/పోగొట్టుకున్న కార్డు)	500,000	500,000
సెక్షన్ 6ఎ- ప్రమాద మరణం (రోడ్డు/రెయిల్)*	200,000	500,000
సెక్షన్ 6ఎ- ప్రమాద మరణం (గాలి)*	500,000	2,500,000
సెక్షన్ 7సి- వ్యక్తిగత డాక్యుమెంట్లు పోగొట్టుకొనుట (పాస్‌పార్ట్ మాత్రమే)	50,000	50,000
సెక్షన్ 1- ఎటిఎం విత్‌డ్రాయల్ కవర్ తరువాత దొంగతనం లేదా రాబరీ	60,000	60,000
సెక్షన్ 6ఎ- చెక్‌డ్ బ్యాగేజ్ కోల్పోవుట (విమానాశ్రయాల్లో మాత్రమే) సింగిల్- ఏదైనా ఒక ఐటమ్‌కి పరిమితి: 50%**	20,000	20,000

* గాయం కలిగినప్పటి నుంచి 12 నెలల లోపు ప్రమాద మరణం కవర్ చేయబడుతుంది.

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఫోరెక్స్‌ప్లస్ కార్డు రకం యొక్క చెల్లుబాటు కాలంలో ప్రమాదంలో కలిగిన గాయం మరియు ఆ తరువాత కలిగిన మరణం మాత్రమే కవర్ చేయబడతాయి.

ఒకవేళ ఇన్‌ష్యూర్‌డ్‌కి కనుక హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌లో అనేక కార్డులు ఉంటే, గరిష్ట ప్రయోజనంతో (అత్యధిక బీమా సొమ్ము) వ్యక్తిగత ప్రమాద క్లెయిమ్ ఒక కార్డుపై మాత్రమే చెల్లించబడుతుంది.

** ఎయిర్‌లైన్ వల్ల కలిగిన చెక్‌డ్ బ్యాగేజ్ పోవడంపై మరియు ఎయిర్‌లైన్ స్వీకరించిన లయబిలిటిపై వర్తింపజేయబడుతుంది. బీమా రక్షణ క్రింద చెల్లింపు, ఎయిర్‌లైన్ చెల్లించవలసిన మొత్తం మేరకు తగ్గిపోతుంది.

a. బీమా రక్షణ పొందేందుకు వర్తమానం మరియు డాక్యుమెంట్/క్లెయిమ్ సమర్పణ, ఏదైనా మోసపూరిత లావాదేవీ/అనధికారిక డెబిట్‌ని లావాదేవీ చేసిన తేదీ నుంచి 30 రోజుల లోపు బ్యాంకుకు తెలియజేయాలి.

b. సపోర్టింగ్ డాక్యుమెంట్లను/క్లెయిమ్‌ని లావాదేవీ జరిగిన తేదీ నుంచి 60 రోజుల లోపు సమర్పించాలి. ఇలా ఇచ్చిన బీమా కవర్‌కి కార్డుల/బ్యాగేజి యొక్క దొంగతనం/రాబరీ కేసులను కవర్‌చేయదు/పరిగణించదు.

రద్దుచేయుట

118. కార్డును హాట్ లిస్టులో పెట్టించడం ద్వారా ఏ సమయంలోనైనా ఈ సదుపాయాన్ని కార్డుహోల్డర్ నిలిపివేయవచ్చు. అయితే, కార్డు క్రియాశీలంగా ఉన్న కాలంలో చేసిన, కానీ సరెండర్ చేసిన తరువాత కార్డుపై పోస్టు చేసిన లావాదేవీలకు, కార్డుహోల్డర్ పూర్తిగా బాధ్యులు. ఒకవేళ ఏదైనా లావాదేవీపై వివాదం ఉంటే, బ్యాంకుకు కార్డుహోల్డర్ తెలియజేయవచ్చు మరియు నెట్‌వర్క్ పార్ట్‌నర్ (వీసా/మాస్టర్‌కార్డు) యొక్క నిబంధనల ప్రకారం బ్యాంక్ చార్జ్‌బ్యాక్‌ని లేవనెత్తవచ్చు.

119. కార్డు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ యొక్క సంపూర్ణ ప్రాపర్టీ మరియు అభ్యర్థన మేరకు వెంటనే మరియు బేషరతుగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఆఫీసర్‌కి తప్పకుండా తిరిగివ్వాలి. దయచేసి మీ కార్డును అందజేయడానికి ముందు బ్యాంక్ అధికారి యొక్క గుర్తింపును తప్పకుండా ఖాయపరచుకోండి.

120. 30 రోజుల నోటీసు ఇచ్చి కార్డును రద్దుచేయడం ద్వారా ఏ సమయంలోనైనా ఈ సదుపాయాన్ని నిలిపివేసేందుకు బ్యాంకుకు హక్కు ఉంది మరియు బ్యాంకుకు రాతపూర్వకంగా ఆఖరి సారి తెలియజేసిన భారతదేశంలోని కార్డుహోల్డర్ యొక్క చిరునామా/ఈమెయిల్/ఎస్ఎంఎస్‌కి పోస్టు చేసిన 30 రోజుల లోపు కార్డుహోల్డర్ అందుకున్నట్లుగా భావించడం జరుగుతుంది.

121. వెంటనే కార్డు సదుపాయాన్ని రద్దుచేసే హక్కు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుకు ఉంది మరియు ఈ క్రింది సంఘటనల్లో ఏవైనా కలిగిన మీదట కార్డు తిరిగివ్వాలి:

    a) ఇక్కడ పొందుపరిచిన నియమ నిబంధనలను పాటించడంలో విఫలంకావడం
    b) హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుతో కుదుర్చుకున్న ఒప్పందం లేదా నిబద్ధత క్రింద ఏదైనా డిఫాల్ట్ సంఘటన
    c) కార్డుహోల్డర్ దివాళా తీయడం, దివాళా ప్రొసీడింగ్స్ ఉండటం లేదా సారూప్య స్వభావం గల ప్రొసీడింగ్స్.
    d) కార్డుహోల్డర్ మరణం

122. ఒకవేళ కార్డు విశిష్టతలకు ప్రతిపాదించిన మార్పుల్లో లేదా కార్డుకు వర్తించే నియమ నిబంధనల్లో మార్పు దేనినైనా కార్డుహోల్డర్ తిరస్కరిస్తే లేదా సమ్మతిని ఇవ్వకపోతే, పైన పేర్కొన్న మార్పులు అమలులోకి వచ్చే తేదీకి ముందు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుకు కార్డుహోల్డర్ ఆ కార్డును తిరిగివ్వాలి.

123. అధికార పరిధి గల ఏదైనా కోర్టు, క్వాసి జ్యుడిషియల్ అధికారులు, చట్టం అమలుచేసే ఏజెన్సీలు మరియు కేంద్ర ప్రభుత్వ లేదా రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఏదైనా ఇతర విభాగానికి కస్టమర్ సమాచారాన్ని వెల్లడించే హక్కు బ్యాంకుకు ఉంది.

ఇండెమ్నిటి

124. ఈ క్రింది వాటి వల్ల ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా బ్యాంకుకు కలిగిన అన్ని బాధ్యతలు, నష్టాలు, డేమేజ్‌లు మరియు ఖర్చులకు బ్యాంకుకు నష్టపూర్తి కలిగించడానికి కార్డుహోల్డర్ అంగీకరించారు:

    a. కార్డుహోల్డర్ యొక్క నిర్లక్ష్యం/తప్పు లేదా దుష్ప్రవర్తన
    b. కార్డుకు సంబంధించిన నిబంధనలు/నియమ నిబంధనలను ఉల్లంఘించుట లేదా అనువర్తించకపోవడం.

c. కార్డుహోల్డర్ ఏదైనా లావాదేవీకి సంబంధించి మోసానికి పాల్పడటం లేదా నిజాయితీ లోపించడం లేదా అతని ఉద్యోగులు/ఏజెంట్లు ఎటిఎంలు/ఇడిసి టెర్మినల్స్ మెషీన్లు మరియు ఆపరేషన్‌లో ఎర్రర్స్ కలగవచ్చు. ఇలాంటి యంత్ర/యాంత్రిక ఎర్రర్స్/వైఫల్యాలకు బ్యాంకుకు నష్టపూర్తి కలిగించడానికి కార్డుహోల్డర్ అంగీకరిస్తున్నారు.

125. ఆర్‌బిఐ యొక్క మారకద్రవ్యం నియంత్రణ నిబంధనలను కార్డుహోల్డర్ అనువర్తించకపోవడం వల్ల కలిగే ఏవైనా మరియు అన్ని పర్యవసానాలకు బ్యాంకుకు కార్డుహోల్డర్ నష్టపూర్తి చేయాలి మరియు హాని లేకుండా ఉంచాలి.

నిబంధనలు

126. కార్డు దరఖాస్తుపై సంతకం చేయడం ద్వారా, కార్డు వెనుక సంతకం చేయడం ద్వారా, కార్డుతో లావాదేవీ చేయడం ద్వారా లేదా కార్డు ఉపయోగించడం ద్వారా ఈ నియమ నిబంధనల యొక్క నిబంధనలను కార్డుహోల్డర్ బేషరతుగా అంగీకరించినట్లుగా మరియు ఆమోదించినట్లుగా భావించడం జరుగుతుంది.

127. కార్డుపై అందించిన పాలసీలను, విశిష్టతలను మరియు ప్రయోజనాలను రివర్స్ చేసే మరియు ఎప్పటికప్పుడు ఈ నియమ నిబంధనలను మార్చే హక్కు బ్యాంకుకు ఉంది మరియు సముచితమని భావించిన ఏ విధానంలోనైనా ఇలాంటి ప్రత్యామ్నాయాలు పేటినైనా కార్డుహోల్డర్‌కి తెలియజేయవచ్చు. కార్డుహోల్డర్ ఇలాంటి మార్పుకు కట్టుబడతారు, ఏదైనా మార్పు అమలులోకి వచ్చే తేదీకి ముందు రద్దు కోసం బ్యాంకుకు కార్డును తిరిగిస్తే తప్ప.

128. బ్యాంకు ఎప్పటికప్పుడు కొత్త సేవలను ప్రవేశపెట్టవచ్చు. ఉన్న మరియు లభించే కొత్త ఫంక్షన్‌లు అందుబాటులోకి వచ్చినప్పుడు కార్డుహోల్డర్‌కి తెలియజేయబడతాయి. కొత్త సర్వీసులకు వర్తించే మారిన నియమ నిబంధనలు కార్డుహోల్డర్‌కి తెలియజేయబడతాయి. ఈ కొత్త సర్వీసులను ఉపయోగించడం ద్వారా, వర్తించినట్లుగా నియమ నిబంధనలకు కట్టుబడటానికి కార్డుహోల్డర్ అంగీకరించారు.

129. ఈ నియమ నిబంధనలు కార్డుహోల్డర్‌కి మరియు బ్యాంకుకు మధ్య మాత్రమే. కార్డు కోసం దరఖాస్తు చేయడం ద్వారా మరియు సర్వీసులకు ప్రవేశసౌలభ్యం పొందడం ద్వారా, ఈ నియమ నిబంధనలను కార్డుహోల్డర్ ధృఢీపరుస్తున్నారు మరియు ఆమోదిస్తున్నారు. ఈ నియమ నిబంధనలు కార్డుహోల్డర్ యొక్క ఏదైనా అకౌంట్‌కి సంబంధించిన నియమ నిబంధనలకు అదనం మరియు అతిక్రమించినట్లుగా కాదు.

పాలించే చట్టం

130. ఈ నియమ నిబంధనలు మరియు/లేదా బ్యాంక్ నిర్వహించిన కార్డుహోల్డర్ యొక్క అకౌంట్‌లలో కార్యకలాపాలు మరియు/లేదా కార్డు ద్వారా ఇవ్వబడిన సర్వీసులను ఉపయోగించడం రిపబ్లిక్ ఆఫ్ ఇండియా చట్టాలచే పాలించబడతాయి మరియు మరొక దేశంతో కాదు. ఈ నియమ నిబంధనల క్రింద ఉత్పన్నమయ్యే ఏవైనా క్లెయిమ్‌లు లేదా విషయాలకు సంబంధించి ముంబయి, ఇండియాలోని కోర్టుల యొక్క ప్రత్యేక అధికార పరిధికి సమర్పించడానికి కార్డుహోల్డర్ మరియు బ్యాంక్ అంగీకరిస్తున్నారు. రిపబ్లిక్ ఆఫ్ ఇండియా కాకుండా ఇతర ఏ దేశంలోని చట్టాలను అనువర్తించకపోవడం వల్ల ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా కలిగే వాటికి బ్యాంక్ బాధ్యత స్వీకరించదు. భారతదేశం కాకుండా వేరే దేశంలో కార్డుహోల్డర్ కార్డుకు యాక్సెస్ పొందగలరన్నది వాస్తవమే అయినప్పటికీ, సదరు దేశంలోని చట్టాలు ఈ నియమ నిబంధనలను మరియు/లేదా కార్డుహోల్డర్ యొక్క కార్డుఅకౌంట్‌లోని ఆపరేషన్‌లను మరియు/లేదా కార్డును ఉపయోగించడాన్ని సూచిస్తుందని వ్యాఖ్యానించకూడదు.

సెవరబిలిటి మరియు మాఫీ

131. ఈ నియమ నిబంధనల యొక్క ప్రొవిజన్‌లలో ప్రతి ఒక్కటి సెవరబుల్ మరియు ఇతర వాటి కంటే విలక్షణమైనవి మరియు ఏ సమయంలోనైనా, ఇలాంటి ప్రొవిజన్‌లలో ఒకటి లేదా ఎక్కువ అక్రమంగా మారిపోతే లేదా చట్టాల క్రింద అమలుచేయలేకపోతే, మిగతా ప్రొవిజన్‌ల యొక్క లీగాలిటి, చెల్లుబాటు లేదా అమలు ఏ విధంగానూ ప్రభావితం కావు. ఫోర్‌గోయింగ్‌తో నిమిత్తం లేకుండా, ఇక్కడ ఇవ్వబడిన నియమ నిబంధనల్లో ఏవైనా అక్రమంగా ఉంటే లేదా అమలుచేయదగినవి కాకపోతే, వెంటనే కార్డును ఉపసంహరించుకునే హక్కు బ్యాంకుకు ఉంది.

132. బ్యాంక్ తీసుకున్న చర్య, డిలే లీనియన్స్ లేదా ఒమిషన్ ఏదీ ఈ నియమ నిబంధనలు తన హక్కులు, అధికారాలు మరియు పరిష్కారాలను ప్రభావితం చేయవు లేదా ఇలాంటి హక్కులు, అధికారాలు లేదా పరిష్కారాలను ఇతరత్రా మరింతగా వినియోగించుకోవడాన్ని ప్రభావితం చేయవు. ఈ నియమ నిబంధనల క్రింద హక్కులు మరియు పరిష్కారాలు సంచితమైనవి మరియు చట్టం లేదా ఈక్విటీ క్రింద బ్యాంకుకు లభించే ఇతర హక్కులు మరియు పరిష్కారాలకు ప్రత్యేకమైనవి కావు.

ఎసైన్‌మెంట్

133. కార్డుహోల్డర్ యొక్క సమ్మతిని తీసుకోకుండా తన స్వీయ విచక్షణ మేరకు తాను ఫిట్‌గా భావించిన మూడవ వ్యక్తి ఎవరికైనా కార్డుకు సంబంధించి తన హక్కులు మరియు బాధ్యతలు వేటినైనా లేదా అన్నిటినీ బ్యాంక్ కేటాయించవచ్చు, బదిలీచేయవచ్చులేదా తెలియజేయవచ్చు అని కార్డుహోల్డర్ ధ్రువీకరిస్తున్నారు.

ఇతరవి

134. తన దరఖాస్తులో మరియు సర్వేల్లో కార్డుహోల్డర్ ఇచ్చిన సమాచారాన్ని, కన్స్యూమర్ రిపోర్టుతో సహా బాహ్య మూలాల నుంచి లభించిన సమాచారాన్ని మార్కెటింగ్ రిపోర్టుల కోసం మరియు బ్యాంకు/అనుబంధీకులునిర్వహించిన కార్యకలాపాలకు ఉపయోగించుకునే హక్కు బ్యాంకుకు ఉంది, కార్డుహోల్డర్ కోసం మార్కెటింగ్ ఆఫర్‌లను అభివృద్ధి చేసేందుకు బ్యాంకుతో పనిచేసే కంపెనీలు ఉపయోగించుకునే మెయిలింగ్ జాబితాలను అభివృద్ధి చేసేందుకు బ్యాంక్ ఈ సమాచారాన్ని ఉపయోగించుకోవచ్చు.

135. సెటాఫ్ చేయడానికి గల సాధారణ హక్కు లేదా చట్టం లేదా ఏదైనా ఇతర ఒప్పందం క్రింద కట్టబెట్టిన ఏదైనా ఇతర హక్కుకు అదనంగా, నోటీసు ఇవ్వకుండానే బ్యాంకుతో మరియు దాని గ్రూప్ కంపెనీలతో కార్డుహోల్డర్ నిర్వహించే ఏదైనా ఇతర అకౌంట్‌తో కార్డుపై ఉన్న బ్యాలెన్స్‌ని మిళితం లేదా సంఘటితం చేయవచ్చు, మరియు ఇలాంటి ఇతర అకౌంట్‌లలో క్రెడిట్‌లో ఉన్న సెటాఫ్ లేదా డబ్బును కార్డుహోల్డర్ యొక్క కార్డు క్రింద అతనికి/ఆమెకు బ్యాంకుతో ఉన్న బాధ్యతను సంతృప్తిపరిచేందుకు చేయవచ్చు.

136. కార్డు కోసం దరఖాస్తు ఫారంలో తెలియజేసిన విధంగా కమ్యూనికేషన్ కోసం తన ఉద్యోగం/చిరునామా/ఈమెయిల్/మొబైల్ నంబరులో ఏదైనా మార్పును కార్డుహోల్డర్ వెంటనే బ్యాంకుకు తెలియజేస్తారు. కార్డుహోల్డర్ యొక్క చిరునామా/ఈమెయిల్/మొబైల్ నంబరును తన రికార్డుల్లో మార్చేందుకు బ్యాంకుకు హక్కు ఉంది, ఇలాంటి చిరునామా/ఈమెయిల్/మొబైల్‌లో మార్పు కనుక బ్యాంకు దృష్టికి వస్తే. కమ్యూనికేషన్ కోసం ఉద్యోగం/చిరునామా/ఈమెయిల్/మొబైల్ నంబరు యొక్క సంప్రదింపు వివరాలు బ్యాంకుకు

తెలియజేసి పూర్తి బాధ్యత కార్డుహోల్డర్‌దే మరియు ఒకవేళ అసత్య చిరునామా/ఈమెయిల్/మొబైల్ నంబరు వల్ల కార్డుహోల్డర్‌కి ఏదైనా నష్టం కలిగితే దాని బాధ్యతను బ్యాంక్ డిస్‌క్లెయిమ్ చేస్తోంది.

137. కార్డుహోల్డర్ పొందిన సదుపాయాలు/సర్వీసులకు ఎప్పటికప్పుడు బ్యాంక్ లేదా దాని అనుబంధీకులు ప్రిస్క్రయిబ్‌చేసినట్లుగా ఇలాంటి నియమ నిబంధనలన్నిటికీ కట్టుబడటానికి మరియు అనువర్తించడానికి కార్డుహోల్డర్ అంగీకరిస్తున్నారు మరియు ఇలాంటి సదుపాయాలు/సర్వీసులకు సంబంధించి లావాదేవీలన్నీ ఇంటర్నెట్, వరల్డ్ వైడ్ వెబ్, ఎలక్ట్రానిక్ డేటా ఇంటర్‌చేంజ్, కాల్ సెంటర్స్, టెలిసర్వీస్ ఆపరేషన్‌లు (వాయిస్, వీడియో, డేటా లేదా వాటి సమ్మేళనం అయినా)తో సహా రిమోట్ లావాదేవీలు నిర్వహించేందుకు సదుపాయాల ద్వారా లేదా ఎలక్ట్రానిక్, కంప్యూటర్, ఆటోమేటెడ్ మెషీన్స్ నెట్‌వర్క్ మాధ్యమాల ద్వారా లేదా బ్యాంక్ లేదా దాని అనుబంధీకులు నెలకొల్పిన ఇతర టెలికమ్యూనికేషన్ మాధ్యమాల ద్వారా చేసిన ఇలాంటి లావాదేవీలన్నీ చట్టబద్ధంగా కట్టుబడినవిగా పరిగణించబడతాయి మరియు ఎప్పటికప్పుడు ప్రిస్క్రయిబ్ చేసినట్లుగా ఇలాంటి సదుపాయాలు/సర్వీసులకు బ్యాంక్ లేదా దాని అనుబంధీకులు ప్రిస్క్రయిబ్ చేసిన నియమ నిబంధనలకు కట్టుబడి మరియు/లేదా అనువర్తించి చేసినప్పుడు చట్టబద్ధ లావాదేవీలు అవుతాయి. లోన్/ఆర్థిక/క్రెడిట్ సదుపాయం లేదా దానిపై బకాయివున్న వడ్డీ/చార్జీలతో పాటు అసలు సొమ్ము చెల్లింపు లేదా తిరిగిచెల్లింపులో కార్డుహోల్డర్ డిఫాల్ట్ అయితే, బ్యాంకు మరియు/లేదా దాని డైరెక్టర్‌లు/భాగస్వాములు/సప్లిమెంటరీ కార్డుహోల్డర్లు, వర్తించినట్లుగా, కార్డుహోల్డర్‌ని బ్యాంక్ లేదా ఆర్‌బిఐ తమ యొక్క పూర్తి విచక్షణ మేరకు ఉపయుక్తమైన విధానంలో మరియు మాధ్యమాల ద్వారా డిఫాల్టర్‌గా రిపోర్టు చేయవచ్చు.

సాధారణ నియమ నిబంధనలపై డిక్లరేషన్:

నా ఫోరెక్స్‌ప్లస్ కార్డుకు సంబంధించి తెలియజేసినట్లుగా మరియు బ్యాంక్ యొక్క వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచిన విధంగా ఎప్పటికప్పుడు బ్యాంకు యొక్క నియమ నిబందనలకు మరియు అమలులో ఉన్న నిబంధనలకు మరియు వాటిల్లో చేసిన మార్పులకు కట్టుబడటానికి నేను అంగీకరిస్తున్నాను.

ఫోరెక్స్‌ప్లస్ కార్డును వినియోగించుట మరియు ఉపయోగించుట రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎప్పటికప్పుడు ప్రవేశపెట్టిన లేదా సవరించిన నియమ నిబంధనలకు లోబడి ఉంటుందని నేను అంగీకరిస్తున్నాను.

ఫోరెక్స్‌ప్లస్ కార్డును బ్యాంకు జారీచేయడానికి ముందు, బ్యాంక్ యొక్క నో యువర్ కస్టమర్ మార్గదర్శకాల క్రింద కావలసినట్లుగా తగిన పరిశీలన చేయడానికి నేను అంగీకరిస్తున్నాను. పాన్, పాస్‌పోర్టు, గుర్తింపు రుజువు, చిరునామా రుజువు, అంతర్జాతీయ విమాన టిక్కెట్ లేదా వీసా మరియు కెవైసి, ఎఎంఎల్ లేదా ఇతర చట్టబద్ధ/రెగ్యులేటరి నిబంధనలను నెరవేర్చడానికి ఇలాంటి ఏదైనా సమాచారం లాంటి అవసరమైన డాక్యుమెంట్లను లేదా రుజువులను నేను సమర్పించవలసి ఉంటుంది.

ఇంకా, ఫోరెక్స్‌ప్లస్ కార్డును ఉపయోగించుట అమలులో ఉన్న మార్గదర్శకాలను అనువర్తించడానికి లోబడి ఉంటుంది, మరియు బ్యాంకుకు అవసరమైన విధంగా, పై డాక్యుమెంట్లను ఎప్పటికప్పుడు బ్యాంకుకు సమర్పించడానికి నేను అంగీకరిస్తున్నాను.

ఎక్కువ ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ ఉండేందుకు బ్యాంకింగ్ మరియు ఆర్థిక సేవలు విస్తరించడానికి మరియు బ్యాంకింగ్ సెక్టార్ యొక్క వ్యాప్తిని పెంచేందుకు, బ్యాంక్ తన స్వీయ విచక్షణ మేరకు, బిజినెస్ ఫెసిలిటేటర్స్ (ఇకపై "బిఎఫ్"గా ప్రస్తావించడమైనది), బిజినెస్ కరెస్పాండెంట్‌లు (ఇకపై "బిసి"గా ప్రస్తావించడమైనది) మరియు సర్వీస్ ప్రొవైడర్‌ల

సేవలను వినియోగించుకోవడానికి నేను అంగీకరిస్తున్నాను. అయితే, బిసి, బిఎఫ్ లేదా సర్వీస్ ప్రొవైడర్‌ల చర్యలు మరియు ఒమిషన్‌కి బ్యాంకు బాధ్యురాలుగా ఉంటుంది.

మామూలు పరిస్థితుల్లో, ఏదైనా ఫీజు మరియు చార్జీలను సవరించడానికి మరియు నాకు కనీసం 30 రోజుల నోటీసు ఇవ్వడం ద్వారా ఏ సమయంలోనైనా నా ఫోరెక్స్‌ప్లస్ కార్డును మూసివేయడానికి బ్యాంకుకు స్వేచ్ఛ ఉందని నేను అంగీకరిస్తున్నాను. అయితే, రెగ్యులేటరి మార్గదర్శకాలు లేదా బ్యాంకు నిబంధనలు పాటించకపోతే, ముందుగా నోటీసు ఏదీ ఇవ్వకుండానే నా ఫోరెక్స్‌ప్లస్ కార్డును మూసివేసే హక్కు బ్యాంకుకు ఉంది.

బ్యాంకు తన స్వీయ విచక్షణ మేరకు, నాకు కనీసం 30 రోజుల నోటీసు ఇవ్వడం ద్వారా మరియు/లేదా ఇతర సర్వీసులకు/సదుపాయాలకు మారిపోయేందుకు నాకు అవకాశం కల్పించడం ద్వారా ఫోరెక్స్‌ప్లస్ కార్డుపై ఇవ్వబడిన సర్వీసులు/సదుపాయాలు/ప్రయోజనం దేనినైనా, పాక్షికంగా లేదా మొత్తాన్ని ఏ సమయంలోనైనా సవరించవచ్చని నేను అంగీకరిస్తున్నాను.

పాన్, చిరునామా లేదా ఇతర డెమోగ్రాఫిక్ వివరాల్లో ఏదైనా మార్పు ఉంటే, వెంటనే బ్యాంకుకు తెలియజేయడానికి నేను అంగీకరిస్తున్నాను, ఈ విషయంలో విఫలమైతే ఏవైనా నిబంధనలను అనువర్తించనందుకు మరియు కమ్యూనికేషన్/డెలివరబుల్స్‌కి నేను బాధ్యుడిని అవుతానని నేను అంగీకరిస్తున్నాను.

నా ఫోరెక్స్‌ప్లస్ కార్డుకు మరియు/లేదా ఏదైనా లావాదేవీకి లేదా అందించిన సర్వీసులకు బ్యాంక్ విధించే అన్ని చార్జీలు, ఫీజు, వడ్డీ, వ్యయాలు చెల్లించవలసిన బాధ్యత నాకు ఉందని మరియు నా ఫోరెక్స్ కార్డుకు డెబిట్ చేయడం ద్వారా వాటిని బ్యాంక్ రికవర్ చేయవచ్చని నేను అంగీకరిస్తున్నాను. ఒకవేళ తగినన్ని ఫండ్స్ లభించకపోతే లావాదేవీ నిరాకరించబడుతుందని నేను అంగీకరిస్తున్నాను మరియు ధృఢపరుస్తున్నాను.

ఫోరెక్స్‌ప్లస్ కార్డు దరఖాస్తు సమయంలో లేదా వ్యాపారం యొక్క మామూలు కోర్సులో ఏదైనా లావాదేవీ చేసే సమయంలో బ్యాంక్ యొక్క సేల్స్ ప్రతినిధి ఎవ్వరికీ నేను డబ్బు నగదు రూపంలో చెల్లించనని నేను అంగీకరిస్తున్నాను.

ఫోరెక్స్‌ప్లస్ కార్డు కోసం దరఖాస్తు, రీలోడ్ మరియు రిఫండ్ ఫారంలో పేర్కొన్న అవసరమైన రాతల ప్రకారం అమలుచేయడానికి నేను అంగీకరిస్తున్నాను.

కరెస్పాండెన్స్ కోసం నేను ఇచ్చిన సంప్రదింపు వివరాలకు ఫోరెక్స్‌ప్లస్ కార్డు మరియు ఐపిన్ వివరాలను కొరియర్/మెసెంజర్/మెయిల్ ద్వారా లేదా తన విచక్షణ మేరకు ఏదైనా ఇతర మార్గంలో డిస్పాచ్ చేస్తుందని నేను అంగీకరిస్తున్నాను మరియు ధృఢపరుస్తున్నాను.

నా రిక్విజిషన్ మేరకు మాత్రమే బ్యాంకు ఐపిన్‌ని రీసెట్‌చేస్తుందని నేను అంగీకరిస్తున్నాను.

మైనర్ యొక్క సహజమైన గార్డియన్ యొక్క సమ్మతితో లేదా కాంపిటెంట్ కోర్టు నియమించిన గార్డియన్ సమ్మతితో పన్నెండు (12) సంవత్సరాల వయస్సుకు పైబడిన మైనర్‌కి ఫోరెక్స్‌ప్లస్ కార్డు జారీచేయబడుతుందని నేను అంగీకరిస్తున్నాను. సదరు మైనర్ మేజర్ అయ్యేంత వరకు పై ఫోరెక్స్‌ప్లస్ కార్డుపై నిర్వహించిన లావాదేవీలన్నిటికీ గార్డియన్ ప్రాతినిధ్యం వహించాలి. మైనర్ మేజర్ అయిన తరువాత, అకౌంట్‌ని నిర్వహించేందుకు గార్డియన్‌కి గల హక్కు ముగిసిపోతుంది. మైనర్ యొక్క ఫోరెక్స్‌ప్లస్ కార్డు ఉపయోగించి మైనర్ చేసిన ఏవైనా ఉపసంహరణలు/లావాదేవీలు/లోడ్/రీలోడ్‌కి పై మైనర్ చేసిన క్లెయిమ్‌పై బ్యాంకుకు నష్టపూర్తి కలిగించడానికి గార్డియన్ అంగీకరిస్తున్నారు.

ఒకవేళ ఫొరెక్స్‌ప్లస్ కార్డులో నెగెటివ్ బ్యాలెన్స్ ఉంటే, నా లింక్డ్ బ్యాంక్ అకౌంట్‌లు దేనిలోనైనా ఉన్న ఏదైనా క్రెడిట్ రూపంలో నా ఫొరెక్స్‌ప్లస్ కార్డును సెటాఫ్‌చేసే హక్కు బ్యాంకుకు ఉంది.

సాంకేతిక లోపం/వైఫల్యం లేదా టెలికమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లో ఏదైనా వైఫల్యం లేదా బ్యాంకు నియంత్రణలో లేకుండా సాఫ్ట్‌వేర్ లేదా హార్డ్‌వేర్ వ్యవస్థల్లో కలిగిన ఏదైనా ఎర్రర్ వల్ల సర్వీసులకు/సదుపాయాలకు విఘాతం కలగడం వల్ల లేదా అవి లభించకపోవడం వల్ల, కలిగిన ఏవైనా డేమేజ్‌లు, నష్టాలకు (ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా) నేను బ్యాంకును బాధ్యురాలిగా చేయనని నేను అంగీకరిస్తున్నాను.

ఈ క్రింది వాటితో సహా వివిధ కారణాలతో సహేతుకంగా అవసరమని భావించిన విధంగా ఇలాంటి వ్యక్తిగత సమాచారాన్ని ఇతర సంస్థలకు బ్యాంక్ ఖచ్చితమైన విశ్వాసంతో బ్యాంక్ వెల్లడించవచ్చని నేను అంగీకరిస్తున్నాను.

1. ఏదైనా టెలికమ్యూనికేషన్ లేదా ఎలక్ట్రానిక్ క్లియరింగ్ నెట్‌వర్క్‌లో పాల్గొనేందుకు
2. లీగల్ ఆదేశాలకు అనుగుణంగా
3. గుర్తింపు పొందిన క్రెడిట్ రేటింగు ఏజెన్సీలచే క్రెడిట్ రేటింగ్ కోసం
4. మోసాన్ని నిరోధించే ఉద్దేశాల కోసం
5. క్రెడిట్ సమాచార బ్యూరోలకు
6. డెలివరిని నెరవేర్చేందుకు సర్వీసు డెలివరి భాగస్వాములతో
7. ఫొరెక్స్‌ప్లస్ కార్డుపై అందించబడిన వివిధ ప్రయోజనాల పంపిణీ కోసం సర్వీస్ ప్రొవైడర్‌లు.

అకౌంట్‌ని తెరిచే ఫారంలో ఇవ్వబడిన సమాచారాన్ని హెచ్‌బిఎల్ గ్లోబల్ లిమిటెడ్ మరియు ఎవరైనా ఇతర మార్కెటింగ్ ఏజెంట్‌లు/కాంట్రాక్టర్లకు, క్రాస్ సెల్లింగ్ కోసం వివిధ ఆర్థిక ప్రొడక్ట్‌ల క్రాస్ సెల్లింగ్‌తో సహా, సర్వీసులు/ప్రొడక్ట్‌లు ఇవ్వడానికి సంబంధించి క్రాస్ సెల్లింగ్ కోసం వెల్లడించడానికి నేను సమ్మతి ఇస్తున్నాను. నేను 'డు నాట్ కాల్' సదుపాయం కోసం రిజిస్టరు చేసుకున్నప్పటికీ ఏదైనా క్రాస్-సెల్ ప్రయత్నానికి ముందు బ్యాంక్ ఎల్లప్పుడూ చెక్ చేసుకోవలసి ఉంటుంది.

నేను పొందిన బ్యాంక్ యొక్క ఏవైనా ప్రొడక్ట్‌లు/సర్వీసుల విశిష్టతలకు సంబందించి నాకు ఏదైనా ఫిర్యాదు ఉంటే, పరిష్కారం కోసం https://www.hdfcbank.com/personal/need-help/contact-us ద్వారా బ్యాంకు యొక్క గ్రీవెన్స్ రిడ్రెసల్ సెల్‌ని నేను సంప్రదించవచ్చని నాకు తెలుసు మరియు ఫిర్యాదు దాఖలు చేసినప్పటి నుంచి 30 రోజుల లోపు నాకు సంతృప్తికరంగా సమాధానం లభించకపోతే, బ్యాంకింగ్ ఒంబుడ్స్‌మన్ స్కీమ్ 2006 ప్రకారం, నాకు అకౌంట్ ఉన్న ప్రాంతంలోని ఇన్‌చార్జ్, రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా నియమించిన ఒంబుడ్స్‌మన్‌ని నేను సంప్రదించవచ్చు మరియు దీని వివరాలు https://www.hdfcbank.com/personal/need-help/contact-us/banking-ombudsman-details లో లభిస్తాయి.

ఒకవేళ బ్యాంక్ ఏదైనా వ్యక్తిగత లేదా సున్నితమైన సమాచారం సేకరిస్తే, బ్యాంక్ వెబ్‌సైట్ https://www.hdfcbank.comలో లభిస్తున్న బ్యాంక్ యొక్క ప్రైవసీ పాలసీ ప్రకారం దీనిని డీల్ చేయడం జరుగుతుంది. నాణ్యత నియంత్రణ ఉద్దేశాల కోసం కస్టమర్‌లతో టెలిఫోనిక్ సంభాషణలను నమోదు చేసే హక్కు బ్యాంకుకు ఉంది.

ఇవ్వబడిన డాక్యుమెంటేషన్ మరియు దరఖాస్తు రూపంతో నిమిత్తం లేకుండా, మీ దరఖాస్తును ఆమోదించే/తిరస్కరించే హక్కు బ్యాంకుకు ఉంది. ఈ విషయంలో బ్యాంకు నిర్ణయం అంతిమం.